విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - గుడివాడ : నియోజకవర్గంలో ప్రతి ఒక్క రహదారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రణాళిక నిధులు రూ.2.50 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో అత్యంత రద్దీగా ఉండే బైపాస్ రోడ్డు కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి అత్యంత దుర్భర స్థితిలో ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలోనే అరవై లక్షల నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. నేడు 80 అడుగుల మేర 2.8 కిలోమీటర్ల వరకు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించామని, త్వరలో రోడ్డుకు ఇరువైపులా రూ.1.50 కోట్ల మున్సిపల్ నిధులతో సిసి డ్రెన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పోసిన పాపాన పోలేదని, గోతుల ప్రభుత్వ పాలనలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు అనేక కష్టాలు పడేవారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు,ఆర్ అండ్ బి అధికారులు ఎన్టీఆర్ స్టేడి యం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర- కూచిపూడి: మొవ్వ మండలం కోసూరు గ్రామంలో శుక్రవారం విజయశ్రీ ఫ్లవర్ హైస్కూలు ఆవరణలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గోళ్ళ ఆంజనేయులుకు రూ.1,60,645లు చెక్కును, కొండపల్లి సుబ్బారావుకు రూ.73,782లు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవినేని రమేష్, శీలం బాబురావుతో పాటు కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-పెడన : ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠ శాల, ఇంటి వద్ద పర్యవేక్షణ అత్యవసరమని 22వ వార్డు టిడిపి ఇన్చార్జ్ పులి రవీంద్రనాథ్ అన్నారు. ఈ మేరకు రామలక్ష్మి వీవర్స్ కాలనీ మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ (పేటీఎం) 3.0 కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు 2025-26వ సంవత్సరానికి చదవడం రాయడం తదితర అంశాలపై పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఉత్సవ వాతావరణంలో జరిగిన సమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరికి ముక్కు కిషోర్, 21 వ వార్డు ఇంచార్జ్ మేడక కిషోర్, యర్రా రవి ప్రసాద్, పృధ్వి కోటయ్య, ఉపాధ్యాయులు మురళి, కిషోర్, రామాంజనేయులు, స్వర్ణలత టీచర్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల నడుమ మెగా పీటీఎమ్-3

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ పీఎం శ్రీ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా టీచర్స్& పేరెంట్స్ మీటింగ్ ఆనందోత్సాహాల నడుమ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుపై, పాఠశాల అభివృద్ధి కోసం సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నిమ్మగడ్డ ఉమా శ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, కూచిపూడి ఎస్ఐ పి శిరీష, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మండవ నీలవేణి, గ్రామ ప్రముఖులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ వాసుదేవరావు, మండవ(బుజ్జి) కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ జే బాబురావు పాల్గొన్నారు. మండలంలోని 9 జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో, రోడ్డు ఎంపీ యుపి పాఠశాలల్లో, 48 ఎంపీ ఎలమెంటరీ పాఠశాలల్లో నిర్వహించగా ఎంఈఓ-1 ఏ భాను ప్రకాష్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి పొలం పాఠశాలల్లో పరిశీలించారు.

విద్యాబోధనలో అంకితభావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-కృత్తివెన్ను: ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమన్వయంతో మెలిగినప్పుడే విద్యార్థుల నుంచి ఉత్తమ ఫలితాలు వస్తాయని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం సంఘమూడిలో జరిగిన మెగా పెరెంట్స్ డే కార్యక్రమానికి కాగిత ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ విద్యాబోధనలో అంకితభావంతో పనిచే యాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు విష యంలో తగిన శ్రద్ధ వహించాలన్నారు. తొలుత కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శశి కుమార్, ఎంపీడీవో ఎస్ శ్రీనివాసరావు, ఏఎంసి చైర్మన్, ఒడుగు తులసిరావు, డీసీ చైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావు, పెడతాను జన సేన కన్వీనర్ పంచకర్ల సురేష్, మండల టిడిపి అధ్యక్షులు, నాగిడి చెన్నకేశవరావు, కార్యదర్శి యాది రెడ్డి కొండ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్రమౌళి, కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, శివాలయం చైర్మన్ చేకూరి వెంకటరావు, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కూనసాని చిన్నా, దాసరి శ్రీనివాసరావు, రాపూరి తాతాజీ, ఎంఈఓ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్లు జరిగాయి. పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్లో జరిగిన సమావేశంలో చల్లపల్లి ఎస్ఐ కె.వై.దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ, చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని, మీరు చదివితే ముందుతరాలు కూడా విద్యావంతులవుతారని తెలిపారు. హెచ్ఎం కెబిఎస్.శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి రమ్య, ఏఎంసీ డైరెక్టరు నాదెళ్ల వెంకట నరసయ్య, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి ఆధ్వర్యంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సహకారం అందించారు. చల్లపల్లి నారాయణరావునగర్లోని మోడల్ పాఠశాలలో జరిగిన సమావేశంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెచ్ఎం కైతేపల్లి దాస్, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎం.సీతామహాలక్ష్మి, వైస్‌ఛైర్మన్ ఎస్కే ఫర్జానా, ఉపాధ్యాయులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు. మం డలంలోని పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శ్రీకాకుళంలో సీపీఐ శత జయంతి ఉత్సవాలు

- ఖమ్మం ముగింపు సభకు భారీగా తరలిరావాలి
- పార్టీ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- గన్నవరం : జనవరి 23న శ్రీకాకుళంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా సీపీఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు కోరారు. శుక్రవారం గన్నవరం సీపీఐ చింతపల్లి పాపారావు భవనం నంద ముక్కామల ఉమామహేశ్వరవు అధ్యక్షతన గన్నవరం సీపీఐ నియోజకవర్గ సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ డిసెంబర్ 10న రైతు సమస్యలపై బందరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని, అలాగే డిసెంబర్ 18న వైద్య కళాశాల ప్రైవేటుకరణ వ్యతిరేకంగా మండల కేంద్రాల్లో నిరసన తెలపాలని కోరారు. జనవరి 28న ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాలు ముగి ంపు సభకు గన్నవరం డివిజన్ నుండి వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. పార్టీ అభివృద్ధికి శాఖ కార్యదర్శులు కృషి చేయాలని తెలిపారు. పార్టీ సభ్యత్వాలు సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత కార్యదర్శిపై ఉందన్నారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా సహాయ కార్య దర్శి అడ్డాడ ప్రసాద్, సీనియర్ నాయకులు వెలగపూడి ఆజాద్, కార్యవర్గ సభ్యులు పెద్దు వాసుదేవరావు, పెద్దు వెంకట రత్నం, గొంది శోభనచలపతిరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మంచి కంటి సాంబయ్య, శనగల సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం

విశాలాంధ్ర- పెడన : పెడన మండలం చెన్నూరు గ్రామంలో ధరతి మాత బచావో(భూమాతను రక్షించండి) కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా ప్రతి రైతు సేవ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నూరులో పెడన మండల వ్యవసాయ శాఖ అధికారి టి సజ్జా. జెన్నీ మాట్లా డుతూ ప్రతి రైతు భూమిని రక్షించుకోవాలి రసా యన ఎరువులు మరియు పురుగుమందులు తక్కువగా వాడాలని సూచించారు. ప్రతి రైతు ప్రక ృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. కొప్పల్లి గ్రా మంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ధాన్యం సేకరణకు గోతాలను ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాల యం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం సేకరణ, వైద్యం, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లాలో గోతం సంచుల కొరత ఉన్నట్లు తెలుస్తుందని, దానికి సంబంధించి తీసుకున్న చర్యలను వివరించాలని కలెక్టర్ ను కోరగా వెంటనే జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ స్పందిస్తూ జిల్లాలో వరికోతలు ఎక్కువగా ఉండటంతో ఒక కోటి గోతం సంచులు అవసరం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటిక 50 లక్షల గోతం సంచులను పంపిణీ చేయడం జరిగిందని, మిల్లర్లతో సమావేశం నిర్వహించి తమిళనాడు నుండి మరో 20 లక్షల సంచులను తెప్పించామని కలెక్టర్ డీకె. బాలాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కెఆర్ఆర్ సిఎస్ డిసి శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డిఎస్ఓ మోహన్ బాబు, మార్క్ఫెడ్ డిఎం మురళీకృష్ణ, డీఎంహెచ్ఓ డా. యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమ శేఖర్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ ప్రాంత పరిధిలో ఉన్న కల్వరి టెంపుల్‌లో గురువారం రాత్రి కల్వరి గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వ్యవస్థాపకులైన దైవజనులు డాక్టర్ పి.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దైవజనులు డాక్టర్ పి.సతీష్‌కుమార్ వేలాది మంది ప్రజలకు కనువిప్పు కలగచేసే అద్భుత మైన క్రిస్మస్ సందేశాన్ని అందించారు. నిజమైన క్రిస్మస్ ఆరాధన అంటే ఏమిటో అర్థవంతంగా వివరించారు. తదనంతరం క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా క్యాండిల్ లైట్ సర్వీస్ కేక్ కటింగ్ కార్యక్రమంతో అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

నిరంతర అధ్యయనంతో విజ్ఞానానికి బలమైన పునాది

విశాలాంధ్ర -పెనమలూరు : నిరంతర అధ్యయనంతో విజ్ఞానానికి బలమైన పునాది వస్తుందని ఏపి హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్ రావు అన్నారు. కానూరు వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల నందు మూడు రోజులపాటు జరగనున్న "హానరబుల్ జస్టిస్ చల్లా కొండయ్య మెమోరియల్ సిద్ధార్థ 4వ నేషనల్ లీగల్ ఫెస్ట్-2025" ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ హైకోర్టు హానరబుల్ జస్టిస్ డా. లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ నిరంతర అధ్యయనం అలవర్చుకోవాలని, జ్ఞాన సముపార్జన అనే నిరంతర కృషి చేస్తూ ఉండాలని అప్పుడే విద్యార్థులు వారి జీవితంలో నైపుణ్యాన్ని పొందగలరని, ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారని తెలిపారు. గౌరవ అతిథి చల్లా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతటి నైపుణ్యాన్ని పొందినప్పటికీ కూడా వినయ విధేయతలు కలిగి ఉండాలని వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. సిహెచ్ దివాకర్ బాబు మాట్లాడుతూ కాలేజీ నిర్వహిస్తున్న ఈ నాల్గవ జాతీయ న్యాయ ఉత్సవానికి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిద్ధార్థ అకాడమీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛాన్సలర్స్ పి.వెంకటేశ్వరరావు, డా. ఏవి రత్న ప్రసాద్, పివిపి సిద్ధార్థ ప్రిన్సిపాల్ దా శివాజీ బాబు, విజయవాడ& జిల్లా స్థాయి న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ విద్యాసంస్థల ఆచార్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు: పింఛను దారులు వార్షిక ధృవీకరణ పత్రాలు నిర్ణీత గడువు లోపు సమర్పించాలని ఉయ్యూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఆకూరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వ తేదీలోపు మాత్రమే సమర్పించాలని ఓ ప్రకటనలో స్పష్టంచేశారు.

ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగిస్తాం

విశాలాంధ్ర-మోపిదేవి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజాలుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం ఎదురుగా మోపిదేవి ప్రధాన సెంటర్ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గత ఐదు రోజుల కిందట కొంత ఆక్రమణ తొలగించగా మిగతా ఆక్రమణను శుక్రవారం తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి మెప్మా పీడీ పెనుమూడి సాయిబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆక్రమణలు తొలగించేలా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి ఎంతో పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందని ఈ క్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ప్రధాన సెంటర్ ప్రాంతం రద్దీగా మరి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆదివారం, మంగళవారాల్లో చాలా ఇబ్బందిగా మారటంతో అవనిగడ్డ శాసన సభ్యులు ఆదేశాల మేరకు ఆక్రమణ తొలగింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మోపిదేవి నుండి చల్లపల్లి వైపు రోడ్డుకి ఇరువైపులా పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించి సెంటర్ ప్రాంతం అంతా సుందరంగా తీర్చిదిద్దుతామని సాయిబాబు తెలిపారు. ఆర్ అండ్ బి డి, గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జ్ ఈవో రామకోటేశ్వరరావు, సర్వేయర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ఆక్రమణను తొలగించారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-ఉయ్యూరు: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం, సామాజిక దురాచార మని ఆకునూరు సర్పంచ్ గోలి వసంత కుమార్ అన్నారు. మెగా పేరెంట్స్ డే, బాల్యవివాహ్ ముక్త్ భారత్ పురస్కరిం చుకుని వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో సర్పంచ్ పాల్గొని బాల్యవివాహాల వల్ల అనర్థాలపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎస్.సరళకుమారి, ప్రిన్సిపాల్ వివిఎస్వి రామలక్ష్మి, వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సీహెచ్ ఉషారాణి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పీవో ప్రశాంతి, పాఠశాల హెచ్ఎం సాగర్, అంగన్వాడీ సూపర్వైజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రై డే విధులను పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం నిడుమోలు పి.హెచ్.సి పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి యుగంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం సిబ్బంది నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించి పరిసరాల పరిశుభ్రత, దోమల ద్వారా వ్యాపించే వైరల్ ఫీవర్స్ గురించి పలు సూచనలు ఇస్తూ మురికి గుంటలలో దోమల నిర్మూలనకు మందు చల్లాలని సూచనలు ఇచ్చారు.

భూమి ఆరోగ్యంపై రంగోలి

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, కే.వి.కే, ప్రయాణం ప్రపంచ నేలల దినోత్సవం నిర్వహించారు. కె.వి.కె సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ అధిక ఎరువులు వాడతె నేల కలుషితం, ఎరువుల పై ఖర్చు పెరగడంతోపాటు వ్యవసాయం ప్రశ్నార్ధకమే అన్నారు. భూసార పరిక్ష ఆధారిత ఎరువులు వాడకంతో ఖర్చు తగ్గించ వచ్చున్నారు. అభ్యుదయ రైతు పరుచూరి సుభాష్ చంద్ర బోస్ చేతుల మీదుగా మట్టి పరిక్షా పత్రాలు అందజేశారు. కే.వి.కె శాస్త్రవేత్త డా.యం వెంకటలక్ష్మి (సస్య పోషణ) విభాగం మాట్లాడుతూ మన నేలలను మనం సంరక్షించుకోవాలి నేలలో రసాయనక ఎరువులతో పాటు పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు, సేంద్రీయ ఎరువులు కోళ్ళ ఎరువులు వేయటం వలన భూమి సారవంతం పెరగుతుందన్నారు. 3 సం" కు మట్టి పరిక్షలు చేయిస్తే నేలలో పోషక సామర్థ్యం , నేలలో పోషక లోపాలు ఉంటే సవరించు కోవచ్చున్నారు. ముందుగా భూమి ఆరోగ్యం మీద రంగోలి నిర్వహించారు. సస్య రక్షణ శాస్త్రవేత్త. డా. కె. రేవతి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కృష్ణవేణి రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి చికిత్స శిబిరం

విశాలాంధ్ర- కూచిపూడి : పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మం డలం కోసూరు విజయశ్రీసన్.ఫ్లవర్ హైస్కూలు లో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వరల కుమార్ రాజా ప్రారంభించారు. ఆయనతో పాటు సన్.ఫ్లవర్ విద్యాసంస్థలచైర్మన్ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, నిర్వాహకులు, శంకర్ నేత్రాలయసిబ్బంది పాల్గొన్నారు. శంకర నేత్రాలయ ఎం.ఈ.ఎస్.యు-పుట్టపర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటిపొర చికిత్సా శిబిరాన్ని డాక్టర్ కృష్ణ మోహన్, ఎండి రాజ్యలక్ష్మి దంపతులు, వేములమడ లక్ష్మీ పెరుమాళ్ళు, ట్రస్టు వ్యవస్థాపకులు వేములమడ శ్రీనివాస సురేష్ బాబు, కుటుంబ సభ్యుల సహకారంతో వారం రోజులు పాటు నిర్వహిస్తున్నారు. 5 నుంచి 8వ తారీఖు వరకు నాలుగు రోజులపాటు పరీక్షలు నిర్వహించి తొమ్మిదో తారీఖు నుంచి ఆపరేషన్లు చేయ ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా తొలిరోజు శంకర నేత్రాలయ సాంకేతిక సిబ్బంది నిర్వహించిన పరీక్షలను శాసనసభ్యులు కుమార్ రాజా బృందం పరిశీలించారు.

విచక్షణ రహిత ఎరువులు వాడరాదు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, శుక్రవారం నెలదినోత్సవం సాధారందా పురుషోతపట్నం రైతు సేవా కార్యాలయంలో నెల దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా ఎం సునీల్ మాట్లాడుతూ, రైతు సోదరులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సేద్యం చేయాలన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కలెక్టర్

విశాలాంధ్ర - చల్లపల్లి : ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా ఎదగాలనీ, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చేయూత అందిస్తుందని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన కలెక్టర్ స్వయం సహాయక సంఘాల మహిళలు డిఆర్డిఎ- వెలుగు ద్వారా ఆర్థికసహాయం పొంది ఏర్పాటు చేసుకున్న వివిధ రకాల డ్వాక్రా యూనిట్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చల్లపల్లి అగ్రహారంలో శ్రీలలితాదేవి ఎస్హెచ్లో సభ్యురాలు ఆకుల నళిని ఏర్పాటు చేసుకున్న దుర్గా బోటిక్ లేడీస్ టైలరింగ్ యూనిట్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్వాహకురాలు నళిని, ఆమెభర్త దుర్గాప్రసాద్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.1.82 లక్షల రూపాయలు, ముద్ర రుణాల కింద రూ.రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం రుణం మంజూరు చేసిందన్నారు. ఖర్చులన్నీ పోను నెలకు రూ.50వేల ఆదాయం లభిస్తోందని నిర్వాహకు రాలు కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, తహసీల్దార్ డి.వనజాక్షి, ఎంపీడీవో ఆనందకుమారి, ఏపీఎం కె.శ్రీనివాస్, ఈవో పివి.మాధవేంద్రరావు తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలని సీఎంకు ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాత్రి సీఎం చంద్రబాబుకు విన్నవించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అమరావతిలోని పీఎంఓ కార్యాలయంలో ఎమ్మెల్యే రాము ముఖ్యమంత్రికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ నియో జకవర్గంలో అత్యంత ప్రధానమైన సమస్యలలో ఒకటైన స్మశాన వాటికల ఏర్పాటు ఆవశ్యకతను సిఎంకు వివరించి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశానన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ, హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల ఏర్పాటు కోసం గుడివాడ పట్టణంలో 10 ఎకరాలు, నియోజకవర్గ వ్యాప్త ంగా అవసరమైన ప్రధాన ప్రాంతాల్లో మరో 35 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదనలు అందించామన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు ప్రతిపాదనలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.

విద్యార్థులు ఆలోచనాశక్తి పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుతం విద్యార్థులు ఆలోచనా శక్తిని పెంపొందించుకోవాలని ఇతర వ్యాపకాలపై మళ్లించకూడదని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. శుక్రవారం పమిడిముక్కల హైస్కూల్లో మెగా టీచర్స్ మీటింగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు విదేశాలకు వెళ్లి విమానాలు ఎక్కాలని కలలు కంటారని కానీ విమానాలు ఎలా తయారు చేశారనేది విద్యార్థులు అవగాహన చేసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకం యువతి ఎక్కువ ఉపయోగిస్తున్నారని ప్రపంచ దేశాలు అంచనాలు చెబుతున్నాయని దానిని యువత సన్మార్గంలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యం. మెర్సి, డివైఇఓ ఐ. పద్మారాణి, ఎంఈఓ శ్రీనివాస్ స్థానికులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, మైనేని నాగేశ్వరరావు, సర్పంచ్ ఎం సునీత, పాఠశాల కమిటీ చైర్మన్ బి భవాని, డిప్యూటీ ఎంపీడీవో జి రామకృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు విరాళం

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖ్య అవసరాల నిమిత్తం రూ. 50 వేలు క్రీ. శే. మండల శివరామకృ ష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సాంబశివరావు ఇచ్చిన విరాళాన్ని మండవ వెంకటరత్నమ్మ డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్‌కు అందించారు. ఆమె మాట్లా డుతూ సామాన్య ప్రజలకు విశేష సేవలందిస్తున్న , ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖ్య అవసరాలకు రూ.50వేలు విరాళం ఇస్తున్నట్లు తెలిపారు. రోగు లకు అవగాహన కల్పించడానికి, కొత్త టెలివిజన్ కొనుగోలు, స్వచ్ఛమైన తాగు నీరు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ అభివృద్ధికి, విద్యుత్ నిరంతర సరఫరాకు ఇన్వెర్టర్స్‌కు ఉపయోగించాలన్నారు. వేమూరి వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. స్థానిక పడమర వీధికి చెందిన నాదుపల్లి సీతానాగలక్ష్మి శుక్రవారం ఉదయం కన్నుమూయగా, వాసవీక్లబ్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించటంతో మృతురాలి సోదరుడు త్రినాధస్వామి నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. ఎల్వి.ప్రసాద్ ఆసు పత్రికి చెందిన టెక్నీషియన్లు వచ్చి రెండు నేత్రాల నుంచీ కార్నియాలను సేకరించారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావు, నంబూరు సుబ్రహ్మణ్య గుప్తాలు ఉన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని ఘంటసాలపాలెం సిబిసిఎన్సి స్కూల్లో మెగా పిటీఎమ్ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కొమ్ముకూరి సాలొమోనురాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ ధోనే రజిని పాల్గొని ప్రసంగిస్తూ ఈ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక విద్యకు మాత్రమే ఉందని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చున్నారు. ఒక చదువుల దీపం ఒక కుటుంబ రూపు రేఖలు మార్చేస్తుందని, తరువాత తరానికి మనమేదన్న ఆస్తి అందించడం అంటే అది ఒక విద్య మాత్రమే అని, ప్రతి ఒక్కరు గ్రహించాలని ప్రతి విద్యార్థి, విద్యార్థినీ చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

విశాలాంధ్ర- పెదపారుపూడి: మండలంలోని అన్ని గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటీఎం)లు శుక్రవారం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ:1 అధికారి శ్రీనివాసరావు, విద్యాశాఖ: 2 అధికారి సురేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర హరికిషోర్ ఆధ్వర్యంలో, పెదపారుపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజవాడ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఈఓ లు వేరువేరుగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలను తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో గమనిస్తూ చదివించాలన్నారు. అలాగే విద్యార్థులు టీనేజ్ అనగా 13 సంవత్సరాలు నుంచి 19 సంవత్సరాల వయసులో విద్యార్థులను ఇంటి వద్ద తల్లిదండ్రులు, పాఠశాల కాలేజీలలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ లు సూచించారు. విద్యార్థులు కష్టమైనా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చునని విద్యార్థులకు ఉద్బోధించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE III ADDL. DIST. JUDGE :: GUNTUR
I.A. No.1007/2025 in M.V.O.P. No. 248 / 2021
Between:
Jammula Annapurnamma ... Petitioner
And
Thummala Pushpalatha & 2 Others ...Respondents
To,
R-1: Mrs. Thummala Pushpalatha, W/o. Sri Hari, R/o. D.No. 7-101, Valluru Road, Vuyyuru(Md), Krishna Dt.-521165. (Owner of the Lorry Bearing No. AP16TE 3618)
R-3: Potnuri Jagadish, S/o. Satya Narayana, R/o.D.No.2-34, Kapula Ramalayam Street, Vuyyuru, Krishna Dt.-521165. (Driver of the Lorry Bearing No. AP16TE 3618)
పై నెంబరు O.Pలోని ఐ.ఏ. నెంబరు 1007/2025లో పిటీషనరు యాక్సిడెంట్‌కు నష్టపరిహారముకోరుచూ దాఖలుచేసిన పిటీషన్‌లో 1&3 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టువారు ది: 08-12-2025కి వాయిదావేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-12-2025.
వట్టిజొన్నల బ్రహ్మా రెడ్డి,
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు.

అంతులేని రోధన

- ఇళ్ళ కూల్చివేతతో ఆగని గుండె కోత
- ప్రభుత్వం ఆదుకోవాలని విలపిస్తున్న బాధితులు
- విలువైన ఆస్తిని కొట్టేయడానికి సొసైటీ మాటున పెద్ద కుట్ర
- నివాసితులకు తక్షణమే న్యాయం చేయాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర -విజయవాడ: జీవితకాలం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి కట్టుకున్న కలల సాకారం కళ్ళముందే కూలిపోవడంతో నివాసితుల అంతులేని రోదనతో అల్లాడిపోతున్నారు. నగరంలోని భవానీపురం జోజినగర్‌లో ఇటీవల చోటు చేసుకున్న 42ఇళ్ళు కూల్చివేత పరిణామం అత్యంత విషాదకరంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా జీవించిన ప్రదేశం ఒక్కసారిగా కూలిపోవ డంతో నిరాశ్రయులమయ్యామని బాధితులు కన్నీరు మున్నీరుతో విలపిస్తు న్నారు. తమ పిల్లల చదువులు, నివాసంలో కొంతమంది తీవ్ర అనారోగ్య సమ స్యలతో బాధపడుతున్నవారు, వృద్ధాప్యంలో ఉన్న తమవారిని తీసుకెళ్లి ఇప్పటి ఇప్పటికీ ఎక్కడ తలదాసుకోవాలని ఆందోళన గురవుతున్నారు. తమ భవిష్యత్ అగమ్యగోచరంగా ఉండటంతో ప్రభుత్వ పెద్దలు ఆదుకోవాలని మొరపెట్టుకు న్నారు. గత కొన్ని యేళ్ళుగా వివాదంలో ఉన్న స్థలం తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందంటూ సాకును చూపిస్తూ లక్ష్మీ రామ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మందిమార్బలంతో వచ్చి అర్ధాంతరంగా ఇల్లు, ప్రక్కనే ఉన్న ప్రార్థనా మందిరాన్ని కూడా కూల్చివేసే కార్యక్రమానికి పూనుకున్నారు. ఇళ్లల్లో ఉన్న సామాన్లు కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా బుల్డోజర్లతోను వివిధ యంత్రాలతో నేల మట్టం చేసి ప్రక్కన ఉన్న అపార్టుమెంట్ వాసులకు కూడా దారి ఇవ్వకుండా హడావుడిగా గోడను నిర్మించేసిన సంగతి తెలిసిందే. వందల కోట్లు విలువైన ఈ స్థలాన్ని కాజేయడానికి సొసైటీని అడ్డంపెట్టుకుని అధికార పార్టీకి చెందిన కొంతమంది పెద్దలు ఆడిన నాటకమని పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చినవారే తమను నట్టేటా ముంచారని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో పలు రాజకీయ పార్టీలు నాయకులు వచ్చి తమకు భరోసా ఇచ్చారని ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం దురదృష్టకరమన్నారు. లక్షలాది రూపాయిలు అప్పులు చేసి స్థలం కొనుగోలు చేసి నిర్మాణం చేసుకున్న ఇళ్లను కూల్చివేయడంతో తీసుకున్న రుణాన్ని ఏ విధంగా తీర్చాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దిగివచ్చి తమకు న్యాయం చేసేవరకు ఇక్కడ నుండి కదలమని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు నిరాశ్రయులను శుక్రవారం పరామర్శించి కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలో నివాసం ఉంటున్న వారికి ముందస్తుగా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా సొసైటీ అత్యంతంగా వేగంగా కూల్చివేడానికి కారణంగా ఏమిటో అని పలు అనుమానాలు తలెత్తున్నాయని అన్నారు. 40 ఏళ్లుగా నివాసము ంటున్న 42 ప్లాట్లకు చెందిన సుమారు 2.17 ఎకరాల స్థలాన్ని ల్యాండ్ మాఫియా కోర్టును అడ్డంపెట్టుకుని హస్తగతం చేసుకునేందుకు పోలీసుల వలయంలో ఇళ్లను కూల్చివేతలు చర్యలకు పాల్పడటం దుర్మార్గమని మండి పడ్డారు. ల్యాండ్ మాఫియా నుండి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బుల్డోజర్‌తో మీ ఇళ్ళు కూల్చి వేస్తాం, మీ సామాన్లు రోడ్డు మీద పడే స్తాం అని బెదిరిస్తున్న ల్యాండ్ మాఫియాను కట్టడి చేసి, బినామీ సొసైటీపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ళుగా ఇదే ప్రాంతములో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న వారికీ గృహ నిర్మాణాలకు అనుమతులు, మంచి నీటి కనెక్షన్స్ ఇచ్చి అందుకు సంబదించిన పన్నులు, అలాగే ఖాళీ స్థలాలకు సైతం వేలకు వేలు పన్నులు వసూలు చేసిన నగరపాలక సంస్థ అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి నివాసితులకు న్యాయం చేయాలని కోరారు. సీపీఐ బృందంలో నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు బుద్దె రాజా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, యువజన నాయకులు చీకటి సైదారావు, మోహన్, హరీష్,స్థానిక పార్టీ నాయకులు టి.పూర్ణయ్య, ఏ.వి రంగారావు,నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కౌన్సిల్ ఎజెండాపై అధికారులతో మేయర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈనెల 10న జరిగే మున్సిపల్ కౌన్సిల్ ఎజెండాపై నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో శుక్రవారం వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అదనపు ఎజెండాలోని ప్రతిపాదనలను ఆయా శాఖధికారులతో చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలకు అధికారులు అందరూ సహకరించాలని, ప్రజలకు నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సెక్రటరీ ప్రభుదాస్, ఇన్‌చార్జి సీఈ సత్యకుమారి, డీసీ సృజన, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈలు సామ్రాజ్యం, చంద్రశేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్, సురేఖ, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, ఏవో సత్యనారాయణమూర్తి, ఏసీ శ్రీనివాస్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

14న కాపుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు, తెలగా, బలిజ, ఒంటరి కులాలకు చెందిన వారి ఆత్మీయ సమ్మేళనం విందు సమావేశం ఈనెల 14న తణుకులోసిఎమ్ కన్వెన్షన్, (ఎన్ హెచ్‌రోడ్) ప్రక్కన ఉండ్రాజవరం జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతందని కాపురిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం గాంధీ నగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటు బీసీలకు గాని ఇటు ఓసీలకు గాని ఇబ్బంది లేకుండా కాపు,తెలగా,బలిజ,ఒంటరి కులాల వారికి జనభా ప్రతాదికగా మేమెంతో మాకంత ఎవరెంతో వారికంత అనే సూత్రాల క్రారం విద్య,ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు ,స్థానిక సంస్థలు,నామినేటెడ్ పోస్టులు,నామినేటెడ్ వర్క్సులో 12 శాతం ప్రత్యేక రిజర్వేషన్లను మహారాష్ట్రలో మరాఠాలకు అమలు చేస్తున్న విధంగా ఇక్కడ కూడా అమలు చేయాలన్న తమ ఏకైక డిమాండ్ అని దీనిఐ చర్చించి భవిష్యత్తు కార్యచరణ చేపడతామన్నారు. దానిలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ సూచనలు,సలహాలు ఇవ్వటానికి ఆత్మీయ సమ్మేళన విందు సమావేశం పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో కాపు నాయకులు మసాబత్తుల శ్రీనివాస్,యర్రంశెట్టి అంజిబాబు,వలవల శ్రీధర్,కాకిలేటి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్ మీట్ 3.0

విశాలాంధ్ర-గంపలగూడెం: పెద్ద కోమెర గ్రామంలోని కస్తూరిబా గాంధీ కళాశాలలోమెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమాన్ని శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జిసిటిఓ బాపట్ల విశ్వ భారతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్వభారతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించే ఈ కార్యక్రమం ఒక పండుగలా కొనసాగుతుందని, ఇది మంచి వాతావరణ మని ఆమె తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్. నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటలక్ష్మి , ఉపాధ్యాయునిలు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ దుకాణంలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ దుకాణంలో మంటలు చెలరేగి అగ్నిప్రమాదానికి గురైన ఘటన శుక్రవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మొగ్గలాజ్‌పురం జమ్మిజట్టు సెంటర్ వద్ద నిత్యశ్రీ రామకృష్ణ ఎలక్ట్రికల్ అండ్ హార్డ్‌వేర్ షాప్‌లో షార్ట్ సెర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ దుకాణంలో పక్కనే వస్త్రా షోరూమ్, పెట్రోల్ బంక్ ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురైయ్యారు. వెంటనే మాచ వరం పోలీసులు, అగ్నిప్రమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తేచ్చారు. అప్పటికే మంటలు పూర్తిగా అంటు కోవడంతో పలు వస్తువులు కాలి బూడిదయ్యాయి. పోలీసులు, అగ్ని ప్రమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపుల్లోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పంది. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఆస్తినష్టం నష్టం ఎంత జరిగిందో తెలియాల్సి వుంది. ఈమేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర నగర పర్యటనలో భాగంగా శుక్రవారం లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, రమేష్ హాస్పిటల్ రోడ్డు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, పటమట హై స్కూల్ రోడ్డు, పంట కాలువ రోడ్డు, మహాత్మాగాంధీ రోడు ప్రాంతాల్లో పర్యటించారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

దొనేపూడి శంకర్ పిలుపు

విశాలాంధ్ర-తిరువూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సుంకర వీరభద్ర భవనంలో శుక్రవారం మర్సకట్ల త్యాగరాజు అధ్యక్షతన నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దొనేపూడి శంకర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల ముగింపుగా డిసెంబర్ 22వ తారీకు తిరువూరులో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్న సభకు ర్యాలీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు, పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మండల కమిటీలు, గ్రామ కమిటీలు బలోపేతం చేయాలని అలాగే నియోజకవర్గం లో పార్టీ పటిష్టతను పెంచాలని రాబోయే నగర పంచాయతీ, గ్రామ పంచాయితీ ఎన్నికలలో పోటీ చేసే విధంగా ప్రణాళికను సిద్ధపరుచుకోవాలని పార్టీ నాయకత్వ శ్రేణులకు ఆదేశాలు ఇచ్చారు. తిరువూరు నియోజకవర్గంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం మరుగున పడిపోయి రైతాంగం ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. గత 8 ఏళ్లగా పూర్తికాని కట్టలేరు వంతెన పనులు ఎప్పుడు ప్రారంభిస్తారంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరువూరు నియోజకవర్గ ఏ కొండూరు పరిసర ప్రాంతాల్లో కృష్ణాజలాల సరఫరాని త్వరితగతిన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో మారు పాదయాత్రతో కిడ్నీ బాధితులతో కలిసి జిల్లా కలెక్టరేట్‌ని ముట్టడి స్తామని హెచ్చరించారు. తిరువూరు నియోజక వర్గంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అధికంగా ఉన్న ప్రాంతం కనుక ప్రభుత్వ ఐటిఐ, ఇంజనీరింగ్ కాలే జీలను నిర్మించి విద్యార్థులకు తీర్చే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వెంటనే రోడ్డు విస్తరణ పనులు, మరమ్మత్తుల పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముగింపుగా అమరవీరులను స్మరిస్తూ శతాబ్ది ఉత్సవాల ముగింపును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు తూము కృష్ణయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొట్టు రమణ, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏ కొండూరు మండల కార్యదర్శి ముచింతల వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గం అధ్యక్షులు కార్పెంటర్ మీరా, షేక్ సుభాని,వేగి వెంకటేశ్వరరావు, పైడిమల్లి రవి సిద్ది కొండలరావు, పమ్మి మోహన్‌రావులు పాల్గొన్నారు.

తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- మద్యం తాగి వాహనం నడిపే కేసులకు శిక్షలు
- రహదారులపై వేగ పరిమితులు తెలిపే సైన్ బోర్డులు
- డీఆర్ఎస్‌సీ సమావేశంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖర్ బాబు

విశాలాంధ్ర-విజయవాడ: గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918 కి తగ్గిందని చెప్పారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317 కి తగ్గాయని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో కలిసి చేపట్టిన చర్యల వల్ల ఈ పురోగతి సాధ్యమైందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ భవానిపురం, ఇబ్రహీంపట్నం, పటమట, కంచికచర్ల, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బస్టాండ్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు మొదలైన ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులలో శిక్షల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, డి ఆర్ ఎస్ సి సభ్య కార్యదర్శి జీవి భాస్కరరావు, డిపిఓ లావణ్య, డీఈవో సుబ్బారావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్, ఎన్జీవో డైరెక్టర్ ఎం వాసు, పోలీస్, రవాణా శాఖల అధికారులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలి

- ఏపీ న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఏకే భాషా

విశాలాంధ్ర-విజయవాడ: న్యాయ సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న న్యాయవాదులకు పరిరక్షణ చట్టం అమలు చేయాలని ఏపీ న్యాయవాదుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏకే భాషా కోరారు. గత మూడు రోజులుగా నగరంలోని ధర్నా చౌక్ లో న్యాయవాదులు చేపట్టిన దీక్షకు అందరూ న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష 50గంటలకు చేరింది. ఈ దీక్షకు ఆయన సంఘీభావం తెలియజేసి మాట్లాడుతూ న్యాయవాదులు పరిరక్షణ చట్టం కోసం ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ మంత్రి లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని, వాటికోసం కమిటీని వేశామని చట్టం అమలు అయ్యే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. హక్కుల కోసం పోరాడే వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నిబంధనలకు విరుద్ధంగా నగరంలో రోడ్లుపై చెత్త వేస్తే జరిమానా విదించటం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. రోడ్ల పైన చెత్త వేసిన, వీఎంసీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకు నేందుకు ప్రతి వారం నిర్వహిస్తున్న మొబైల్ రోడ్డును శుక్రవారం సర్కిల్-1 కార్యాలయంలోని కలరా హాస్పిటల్ వద్ద నిర్వహించారు.

మెగా పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర-ఎకొండూరు: మెగా పేరెంట్ టీచర్ సమావేశం 3.0 నిర్వహణను ఎ కొండూరు మండలంలోని రామచంద్రపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు షేక్. నిఖత్ సుల్తానా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి రోజా రాణి దంపతులు ఈ సందర్భంగా జరిగిన సమావేశం విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్స్ కార్యక్ర మాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో నిర్వహించడం ఆనందదాయకమని అలానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రధానమైన అంశం పదవ తరగతి పిల్లలకు వంద రోజుల్లో జరిగే ప్రధాన పరీక్షలకు విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్న తీరు వారిని ఇళ్ల దగ్గర తల్లిదండ్రులు కోడా వారిని చదివించే విధంగా చూసుకోవడం వంటి అంశాలపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పనిచేసే సానిటరీ సిబ్బందికి మరియు వంటవారిని గడ్డి కృష్ణారెడ్డి దంపతులు శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి రాజేశ్వరి ఉపాధ్యాయులు ఎం బసవయ్య విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దత్తత గ్రామంలో ఇంటింటి సర్వే

విశాలాంధ్ర- మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన మొరుసుమల్లి గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వారం రోజుల స్పెషల్ క్యాంపు ను ప్రారంభించారు. ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా మొరుసుమల్లి గ్రామంలో "డ్రాప్ ఔట్స్ , ఇంటింటి సర్వే, డిజిటల్ శిక్షణా తరగతులు " అనే అంశాల పై అవగహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్ లో విద్యార్థులు నమోదు ను పెంచవచ్చని, ప్రభుత్వ అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే టూల్స్ మీద శిక్షణ పొందితే వారి వారి స్కూల్స్ లో వీటిని ఉపయోగించి విద్యా బోధన చేయవచ్చని తద్వారా విద్యార్థు లకు మంచి భవిష్యత్తుని ఇచ్చిన వారమవుతామని సూచించారు. యన్.యస్.యస్ వాలంటీర్లు మొర్సుమల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థుల స్కూల్ డ్రాప్ ఔట్స్ వివరాలను "ఇంటింటి సర్వే" ఇది ప్రభుత్వాలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి గణాంకాలను సేకరించడం వలన ప్రభుత్వ పథకాలు, విధానాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల యన్.యస్.యస్. ఇన్ ఛార్జ్ ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, చల్లా సుబ్బారావు, వివిధ విభాగాల యన్.యస్.యస్. ఇన్ ఛార్జ్ లు, యన్.యస్.యస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

పట్టణ వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



విశాలాంధ్ర -కంచికచర్ల : రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రేపటి నుంచి కంచికచర్ల పట్టణంలో జరిగే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురించి ఈ రోజు శుక్రవారం నాడు కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు కార్యాలయంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ హోదాల్లో ఉన్న వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురించి వివరిస్తూ కార్యాచరణ ప్రణాళిక గురించి మాట్లాడుకోవడం జరిగిందని,పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట : దేవినేని ఉమ

విశాలాంధ్ర-కంచికచర్ల : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యా రంగం సరికొత్త శిఖరాలను అధిరోహించబోతున్నట్లు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కంచికచర్ల హైస్కూల్లో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0లో దేవినేని ఉమా పాల్గొన్నారు. విద్యార్థుల ఉద్దేశించి దేవినేని ఉమా మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గా ఎన్వి రమణ, మంత్రులుగా దేవినేని రమణ తోపాటు తాను కూడా కంచికచర్ల హైస్కూల్లోనే విద్య అభ్యసించామని, ఎందరో వివిధ రంగాలలో విజయవంతమైన వ్యక్తులుగా ఎదిగారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో విద్యారంగం సరికొత్త శిఖరాలను అధిరోహించబోతోంద``న్నారు. విద్యాశాఖను ఉన్నతంగా తీర్చిదిద్దాలనన్న లక్ష్యంతో మంత్రి లోకేష్ అనేక సంస్కరణ చేపట్టారనీ, స్కూళ్ళలో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాసులు విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బంగారుమయం అవుతుందన్నారు. కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, బాలాజీ గురునాథం, ఎంపీటీసీ ఉదయ్ కిరణ్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే గ్రామాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : గ్రామంలోనివారంతా విద్యావంతులుగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని రెడ్డిగూడెం మండలం కూనప రాజు పర్వ గ్రామ మాజీ ఉపసర్పంచి, గ్రామ ప్రముఖులు పొన్నగంటి కృష్ణప్రసాద్ అన్నారు. గ్రామంలో జరిగిన పలు పాఠశాలల్లో శుక్రవారం జరిగిన మెగాపేరెంట్ మీట్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎస్సీవాడ మండలపరిషత్తు పాఠశాలలో పాల్గొన్న ఆయన అక్కడి విద్యార్థులకు నోట్ పుస్తకాలను వితరణగా అందజేశారు. ఇదే గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, బీసీ కాలనీ మండలపరిషత్తు పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-నందిగామ: తొర్లికొండ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ కార్యక్రమంగా మున్సిపల్ కమిషనర్ చైర్మన్ అన్నారు శుక్రవారం స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో తొర్లికొండ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ కార్మికులకు 150 మందికి 150 రగ్గుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ట్రస్టు ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరు కూడా సేవ మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ తొర్లికొండ వెంకట్రావు, సీతారామయ్య,డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, బందారు కేదార్నాథ్ శర్మ,మండలపు సీతారామయ్య,కోప్పు సాయి, వైఎస్ఎన్ బాబు, నల్లని రాఘవ, పులిపాటి లక్ష్మణరావు,మునుగంటి కామేశ్వరరావు,గోపు సుబ్రహ్మణ్యం, మారం అమరయ్య, పబ్బతి సీతారామ గుప్త, తుటారి కృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, మురుమూరు శివ, రజియా బేగం, లక్ష్మీ, నవీన్, కొట్టే బద్రి, చల్ల గాంధీ, మారం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయంగా ఆ భూమి మాదే

- మా సొసైటీ కొనుగోలు చేశాకే ప్లాట్లుగా అమ్మారు
- కోర్టులన్నీ మాకే అనుకూలంగా తీర్పు ఇచ్చాయి
- శ్రీలక్ష్మీ రామ కో-అపరేటివ్ సొసైటీ ప్రతినిధుల వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): న్యాయంగా ఆ భూమి మాదేనని శ్రీలక్ష్మీ రామ కో-అపరేటివ్ సొసైటీ సభ్యుడు హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం విజయవాడ భవానీ పురంలోని శక్తి గ్రాండ్ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1981లో సొసైటీ స్థాపించి భవానీపురంకు చెందిన అబ్దుల్ మజీద్ నుంచి 2.17 ఎకరాల భూమిని కొనుగోలు అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు. 1982లో ల్యాండ్ సీలింగ్ అనుమతులురాని కారణంగా తమకు రిజిస్ట్రేషన్ జరగలేదని చెప్పారు. 1984లో రిజిస్ట్రేషన్ కోసం కోర్టులో సూట్ ఫైల్ చేశారని తెలిపారు. 1995లో సీలింగ్ అనుమతి తీసుకుని కోర్ట్‌లో డబ్బులు చెల్లించి తమకు రిజిస్ట్రేషన్ చేయమని ఉత్తర్వులు వచ్చాయన్నారు. 1996లో మజీద్ అనే వ్యక్తి కోర్ట్ అప్పీల్‌కు వెల్లారని, 2001లో వేరే వాళ్లకి ప్లాట్స్ రూపంలో మజీద్ అమ్మేశాడని చెప్పాడు. 2013లో ఆ భూమి మాకే చెందుతుందని కోర్ట్ అనుమతి ఇచ్చిందన్నారు. తామ భూమి ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. 2014వరకు ఆ భూమి పొలంగా ఉందన్నారు. 2015లో కోర్ట్ ద్వారా నోటీసులు ఇచ్చామని తెలిపారు. 2.17 ఎకరాలు షేక్.ఇస్మాయిల్, మజీద్ వద్ద ప్లాట్స్ కొనుగోలు చేశారని తెలిపారు. క్రింద కోర్ట్‌లో ప్లాట్స్ కొనుగోలు చేసిన వారు రకరకాలు పిటిషన్స్ వేశారని చెప్పారు. అన్నీ కోర్ట్‌లో లక్ష్మీరామ సొసైటీకి అనుకూలంగా తీర్పులు వచ్చాయన్నారు. క్రింది కోర్ట్‌లో ఇచ్చిన తీర్పు ఆధారంగా మాకు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చాకా, ఆస్తినీ స్వాధీనం చేసుకునేందుకు వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కేశినేని శివనాథ్, జనసేన నాయకులు అభ్యర్థన మేరకు ఆగస్టు ఖాళీ చేయించే ప్రక్రియ నిలిపివేశామని తెలిపారు. అక్టోబర్ 31వతేదీ వరకు గడువు ఇవ్వమని బాధితులు కోర్ట్‌ను కోరారని తెలిపారు. నవంబర్‌లో మరలా గడువు కోరుతూ కోర్ట్‌లో పిటిషన్ వేశారని చెప్పారు. తమ స్థలాన్ని స్వాధీనం చేసుకోమని నవంబర్ 4వతేదీన సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, అమీనాలను, పోలీసులను ఆ ఆర్డర్‌ను అమలు చేయాలని కోరింద న్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ నాయకుల మద్దతు లేదన్నారు. బాధితుల ంతా మజీద్, ఇస్మాయిల్ చేతుల్లో మోసపోయారని చెప్పారు. శ్రీ లక్ష్మీ రామ కో-ఆపరేటివ్ సొసైటిలో 52 మంది ఉన్నారని చెప్పారు. న్యాయపరంగా, ఆభూమి మాదేనని కింద కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు ఆదేశాలు ఉన్నాయన్నారు. మా స్థలాన్ని ఎవరూ అక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

CHANGE OF NAME

I, **DEVARASETTY RAMANAYYA (Old name)** S/o. DEVARASETTY GOPAL, resident of Door. No.30-10-7, Ayyanna Naidu Street, Durga Agraharam, Vijayawada, NTR District Andhra Pradesh, India., have changed my name as **DEVARASETTY RAMANAIAH (New Name) S/o. DEVARASETTY GOPAL.** Hereafter my name is known as **DEVARASETTY RAMANAIAH (New Name) S/o. DEVARASETTY GOPAL.**

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

ఓ.ఎస్.నెం.3/2020

బిట్వీన్:

రాచర్ల బలరాం - వాది

Vs.

1. దొడ్డా ఇందిర మరియు ఇతరులు - ప్రతివాదులు

To,
Dodda Indira, W/o. Late Venkateswara Rao, Resident of behind the House of Guttikonda Srinu, Vishnupriya nagar, Jaggaiahpet - 521125, NTR District.

పై నెంబరు దావాలో వాదిని మీరు క్రాస్ ఎగ్జామినేషన్ చేయుటకుగాను **ది. 12-12-2025వ** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 12-12-2025వ తేదీన 10-30గం॥లకు** మీరు స్వయముగాగాని, మీ ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీ వాదనను తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

కాసరగడ్డ నాగేశ్వరరావు,
పి. సుజాత,
వాది తరపు న్యాయవాదులు, జగ్గయ్యపేట
సెల్ : 9848222592.
నందిగామ,
ది. 04-12-2025

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాలలో బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం జరిపారు. ప్రధానోపాధ్యాయురాలు జయ రత్నరాణి అధ్యక్షత వహించారు. మండల నాయకులు, అధికారులు హాజరై తొలుత విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి కాజా శ్రీనివాసరావు, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, సర్పంచ్ బాణావత్ కుషిభాయ్, నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు, మండల దళిత నాయకులు దేవరపల్లి చంటి, పాఠశాల చైర్మన్ పులివర్తి రమేష్, పర్వతనేని హర్ష, మెగావత్ శంకర్ నాయక్, విశ్రాంత ఉద్యోగి కొండా నాయక్, హనుమాన్ నాయక్, తాడిబోయిన ఏడుకొండలు, పులివర్తి రాజేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఘనంగా ప్రపంచ నేత దినోత్సవం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల పరిధిలోని వేములూరుపాడు గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి జె.వాసంతి సారధ్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు ఏర్పాటు చేసిన రైతుల సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ శివన్నారాయణ మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రముఖ పాత్ర పోషించేది సారవం తమైన నేలేనని, నేలను పరిరక్షించుకునేందుకు భూ పరీక్షలు తప్పనిసరన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పొటాషియం, భాస్వరం ఎరువులను వేసుకోవాలని అదేవిధంగా భూమిలో ఉండే పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులను బతికించుకొని దిగుబడినిచ్చే మంచి పంటలు పండించుకోవడానికి సేంద్రియ ఎరువులు వాడుకోవాలన్నారు. జనుము, జీలుగ, పిల్లి పెసర వంటి పంటలను సాగు చేసి భూమి లోపల కలియదున్నాలన్నారు. అలాగే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకొని పశువుల ఎరువులను వేసుకొని నాణ్యమైన అధిక దిగుబడులను రైతులు సాధించవచ్చు అన్నారు. రసాయన ఎరువులతో పాటు మొక్కలపై వచ్చు సూక్ష్మ ధాతు పోషకాలు జింకు, బోరాన్, సల్ఫర్, మెగ్నీషియం వంటి వాటిని కూడా సమపాళ్లల్లో ఉపయోగించి అధిక దిగుబడి పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లాం ఫారం నుంచి డాక్టర్ వి.శైలజ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బి.ఆశాజ్యోతి, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వాలీబాల్ గ్రౌండ్‌కు ఎల్ఈడీ లైట్ల అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఆంధ్ర ప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు సహకారంతో నిడ మర్రులోని బాబు జగ్జీవన్‌రామ్ యూత్‌కు వాలీబాల్ ఆడుకోవడానికి అవసరమైన రూ.20 వేలు విలువ గల ఎల్ఈడి లైట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించ డానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. యువతలో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడానికి లోకేష్ పలు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడా స్ఫూర్తి వైపు వెళ్లే విధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా సదుపాయాల విస్తరణ, యువ క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, క్రీడా సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. యువతలో శారీరక దారుఢ్యం, క్రమ శిక్షణ, జట్టు భావన పెంచే దిశగా ఈ చర్యలు దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెపోగు రాజీవ్, వాడకొప్పు ఆనంద్, కట్టెపోగు ఏసుబాబు, మహేంద్ర, రాజు, గోవర్ధన్, పొలురాజు, వెంకట్, పవన్, కిషోర్ పాల్గొన్నారు.

ఉండవల్లిలో ఘనంగా మెగా పేరెంట్స్ డే

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. టీడీపీ ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా సరేంద్ర, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు శిగిరిశెట్టి రాజా రమేష్, జంగాల వెంకటేష్, గాదే బసివిరెడ్డి, గాదే శ్రీనివాసరావు, సనకా బుచ్చిబాబు, కూనపరెడ్డి రమేష్, యర్రంశెట్టి రాము, బొబ్బ రవితేజ, సిగిరిశెట్టి లీలాకృష్ణ, లామ్ మహేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల పరిధిలోని అమీనాబాద్, వేములూరిపాడు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల పనులు కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని గ్రామాల ప్రజలు విద్యుత్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత, తనఖాదారు, సహ-ఋణగ్రహీత(లు) మరియు హామీదారు :- (1) బోడపాటి కిరణ్‌ప్రసాద్ (ఋణగ్రహీత), (2) బోడపాటి రమాదేవి (సహ-ఋణగ్రహీత), (3)బోడపాటి జయకుమారి (సహ-ఋణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఋణఖాతా **FEDPTBSTL0479573** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చులు వగైరాలతో కలిసి తేదీ:**19.09.2025 నాటికి రూ.2050530/- (ఇరవై లక్షల యాభైవేల ఐదువందల ముప్పై రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : 19.09.2025 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత/తనఖాదారు/సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **తేదీ: డిసెంబరు 04, 2025** న **లాంఛనప్రాయంగా** స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఋణఖాతా **FEDPTBSTL0479573** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **19.09.2025 నాటికి రూ.2050530/- (ఇరవై లక్షల యాభైవేల ఐదువందల ముప్పై రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్ 1 : తనఖా పెట్టిన ఆస్తి వివరాలు: ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522034, గోరంట్ల గ్రామపంచాయతీ, అసెస్‌మెంట్ నం.705, 108.8 చదరపు మీటర్ల కొలతతో డి.నం.31, పంచాయతీ డోర్ నం.5-51 ఆధారంగా ఉన్న ఆస్తి యావత్తు. పై ఆస్తి యొక్క హద్దులు : తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: బోడపాటి సాంబయ్య ఆస్తి సరిహద్దు, ఉత్తరం: శురకా సాంబశివరావు యొక్క ఆస్తి సరిహద్దు, దక్షిణం: బోడపాటి సాంబశివరావు ఆస్తి యొక్క సరిహద్దు.

ప్రదేశము : గుంటూరు,
తేదీ : 04/12/2025

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి: మంత్రి

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్రపౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. అంగలకుదురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మీ చుట్టు ప్రక్కల వాతావరణాన్ని గమనించండి.. సమాజానికి ఉపయోగపడే అంశాలను స్వీకరించాలన్నారు. గ్రామానికి ఏ విధంగా ఉపయోగపడగలమో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో చక్కటి వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయునిని అభినందించారు. ఆత్మవిశ్వాసంతో సభలో మాట్లాడిన చిన్నారులను ప్రశంసించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలంటే ఉపాధ్యాయుని వల్లనే అవుతుందని, వారు లేనిదే ప్రపంచం లేదని, వారిని గౌరవించాలని సూచించారు. చిన్నారులు డ్రగ్స్‌కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పోలీస్ ఫోన్ నంబర్లు వంటి కనీస సమాచారం కలిగి ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. అంగలకుదురు ప్రాంత అభివృద్ధికి అందరూ సమిష్టి కృషి చేయాలని కోరారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలతో సహా జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదికను ఇస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు ఒక యాప్‌ను అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు, మార్షల్ ఆర్ట్స్, ఎక్స్పోజర్ విసిట్‌లు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. సబ్ కలెక్టర్ సంజన సింహా మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల అభ్యసన ప్రక్రియను తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఉపాధ్యాయులు విభిన్న బోధనా పద్ధతులు వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత వెలికి తీయడం అవసరం అన్నారు. 3వ తరగతి విద్యార్థిని ఛాత్రీన్ స్పీచ్ అందరిని ఆకట్టుకుంది. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై చిన్నారి ప్రసంగాన్ని అందరూ ఆసక్తిగా తిలకించారు. ఛాత్రీన్ ఏమాత్రం బెరుకు లేకుండా ఇంగ్లీషులో స్పీచ్ అదరగొట్టిందని అందరూ ప్రశంసించారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డీఈవో రేణుక తదితరులు ఉన్నారు.

విద్యకు ప్రాధాన్యత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. తాడికొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతి శనివారం నో బ్యాక్ డేను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు వసతుల గురించి ప్రిన్సిపాల్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విధుల నిర్వహణకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యం: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజలకు అత్యుత్తమమైన సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణకు అనుకూలమైన,

సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రధాన లక్ష్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే 'పోలీస్ స్టాఫ్ గ్రీవెన్స్ డే' కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ సర్వీసు, బాధ్యతలు, విధి పంపిణీ, బదిలీలకు సంబంధించిన సమస్యలను ఎస్పీకి వినతిపత్రాల రూపంలో అందజేశారు. వినతులను ఎస్పీ సావధానంగా పరిశీలించారు. సమస్యల తీరును అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాధిపతులకు తక్షణ సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీలు, స్థానిక అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బదిలీలు పారదర్శకంగా, న్యాయంగా చేపడతామని తెలిపారు. స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంక్షేమ చర్యలు, విధుల్లో మానసిక ఒత్తిడి తగ్గించే చర్యలను జిల్లా పోలీస్ పరిపాలన ప్రాధాన్యతగా తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. ఈ చర్యల ద్వారా పోలీసులు ప్రజలకు మరింత సమర్థవంతమైన, నాణ్యమైన సేవలు అందించగలరని అన్నారు.

జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థులకు చదువుతో పాటు జీవన నైపుణ్యాలు ఉండాలని, చదువు, జీవన నైపుణ్యాలు పెంపొందించుకొనుటకు పాఠశాల సరైన వేదిక అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. స్థానిక స్టాల్ బాలికల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థిని అక్కున చేర్చుకుని చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదికను తెలియజేయాలని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను ఉద్దేశించి మీరు ఏమి చేయాలి అని అడిగారు. భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారో ఇప్పటి నుండే కలలు కనాలి అని సూచించారు. ఉన్నత అవకాశాలు, ఆశయాలు కోసం మీ స్నేహితులతో, ఉపాధ్యాయులతో మాట్లాడండి అని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలి, చదవాలి అన్నారు. మన జీవిత కాలంలో మొదటి 25 సంవత్సరాలు కీలకమైన దశ అని, ఈ దశలో అభ్యసన, జీవితానికి చక్కని పునాదులు వేస్తాయని అన్నారు. మొదటి 25 సంవత్సరాలు కష్టపడితే తరువాతి 75 సంవత్సరాలు ఆనందంగా జీవితం గడపవచ్చని అన్నారు. బాలికలకు చదువు, ఉద్యోగం అవసరం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, మండల విద్యా శాఖ అధికారి ఎస్.ఎం.ఎం అబ్దుల్ కుదుష్, నాగేంద్రమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద కుమారి, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం శోచనీయం

విశాలాంధ్ర-దుగ్గిరాల: హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో గాన గంధర్వులు దివంగత ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని కొందరు అడ్డుకోవడం శోచనీయమని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు షేక్ సుభాని అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలు ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కానే కాదని, ఆయన దేశం గర్వించే ఒక గొప్ప కళాకారుడని, అసలు కళాకారులకి ప్రాంతీయత అనేది ఉండదని అన్నారు. బాలు విగ్ర హాన్ని అడ్డుకోవడం వల్ల ఆయన ఖ్యాతికి వాటిల్లే భంగమేమి లేదని, అడ్డుకున్న వాళ్లకే అపఖ్యాతి అన్నారు. ప్రపంచం మెచ్చిన కళాకారుడు ప్రాంత సీమలకు అతీతుడు భాషలు దాటి, కుల మతాలు దాటి, దేశాలు దాటి ఆయన గానంతో కోట్ల మంది హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఆయన మన తెలుగువారు అయినందుకు గర్వపడాలి గౌరవించు కోవాలి, అంతే కానీ ఇలా ప్రవర్తించడం తగదన్నారు. బాలసుబ్రహ్మణ్యం పేరు ఒక ప్రాంతానికి చెందదు, భారతదేశానికి చెందుతుందన్నారు. గుర్రం జాషువా చెప్పినట్లు 'సుకవి జీవించు ప్రజల నాల్కలపైనా' అన్నట్టు సినిమా పాటలున్నంత కాలం బాలసుబ్రహ్మణ్యం ప్రజల గొంతుల్లోనా వారి మనస్సులోన ఉంటారని అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయకూడదని కొందరు అనడం, అది కళను అర్థం చేసుకోలేని వారి బాధాకరమైన వైకల్యమన్నారు. సమావేశంలో షేక్ నజీర్, మహబూబ్ సుభాని, కాకా వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవటం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను తిలకించిన మాజీమంత్రి డొక్కా

పుస్తకాలు అనేక రుగ్మతలకు పరిష్కారం: వినయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవటాన్ని అలవర్చుకోవాలని మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల ఆవరణలో విశాలాంధ్ర బుక్ హౌస్ వారి 25వ పుస్తక ప్రదర్శన గత పది రోజులు నుంచి జరుగుతుంది. ఈ మేరకు ఆయన పుస్తక ప్రదర్శనను తిలకించారు. ప్రదర్శనలో ఉంచిన అన్ని రకాల పుస్తకాలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పుస్తకాలు కొనడం..చదివించడం అనేది గుంటూరు సంస్కృతి అన్నారు. పుస్తకాలు ఇంట్లో ఉంటే సంతోషంగా గడపొచ్చని పేర్కొన్నారు. రామాయణం, మహాభారతం, ఇంగ్లీష్ పోయెట్రీస్, గాంధీకి సంబంధించిన పుస్తకాలు, లేటెస్ట్ సాహిత్యాలకు సంబంధించిన పుస్తకాలు, పిల్లలకు సంబంధించి బాల సాహిత్యం, పద్య సాహిత్యం ఇలా ఎవరి అభిరుచికి తగ్గట్టు అన్ని రకాల పుస్తకాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పుస్తక ప్రియులందరూ విశాలాంధ్ర ప్రదర్శనను సందర్శించి కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం డీబీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ యోగంలో పుస్తకాలు చదవడం చాలా అవసరమన్నారు. అనేక రుగ్మతలకు పరిష్కారం పుస్తకాలని, బాలల నుండి వయోవృద్ధుల వరకు అవసరమైన సాహిత్యాన్ని చదవటం అనేది మన సంస్కృతి అని, దీనిని కొనసాగించాలన్న లక్ష్యంతో విశాలాంధ్ర పబ్లికేషన్ ఈ ప్రదర్శనను నిర్వహించటం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. డిజిటల్ మీడియా యుగం పెరిగిన తరువాత సంస్కృతి పరంగా మనం బాగా వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. సాంస్కృతికపరమైన వెనుకబాటుతనం కూడా బాగా పెరిగిందని, సాంస్కృతికపరమైన సాహిత్యం అభివృద్ధి చెందాలంటే పుస్తకాలను చదవటం చాలా అవసరమని కోరారు. చిన్న పిల్లల నుండి వయోవృద్ధుల వరకు వారి మానసిక ఆరోగ్యం బాగుండాలంటే పుస్తకాలు చదవటాన్ని అలవర్చుకోవాలని సూచించారు. చాలామంది పిల్లలు నేడు పుస్తకాల స్థానంలో ఫోన్లకు ఎడిట్ అవుతున్నారని, దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ శ్రీనివాస్, విశాలాంధ్ర గుంటూరు ఇన్‌ఛార్జ్ వి.ఎల్ నరసింహారావు, పాలకాయల వెంకట్, లాయర్ మార్పుల సంజీవరెడ్డి, సముద్రాల కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యా రంగంలో నూతన ఒరవడి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల ద్వారా విద్యా రంగంలో నూతన ఒరవడికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం భారత్ పేటలోని మున్సిపల్ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించుకోవాలని, వారి ప్రవర్తన, మిత్రులు, ఆలోచన విధానంను క్షుణ?ంగా పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదువుకోవాలని, ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండి క్రమపద్ధతిలో చదువుకొన్న వారేనన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.నాగ మంజరి, పేరెంట్స్ కమిటి చైర్మన్ ఎం.దుర్గా భవాని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నంకు చెందిన సుమయ(18) నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతుంది. కాలేజీకి వెళ్లి ఎగ్జామ్ రాసి స్నేహితుడు బైక్‌పై వస్తుండగా మద్రాస్ కాలవ బ్రిడ్జిపైకి రాగానే లారీని ఓవర్ ట్రాక్ చేయబోయి లారీ వెనక చక్రాల క్రింద విద్యార్థిని సుమయ పడి చక్రం తల మీదకు ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్నేహితుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తాడేపల్లి ఎస్సై ఖాజావలి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్‌కి తరలించారు. లారీని, లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాజావలి తెలిపారు.

వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో మెగా పీటీఎం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం(మెగా పీటీఎం) శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు ఉపాధ్యాయులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పాఠశాల అబ్జర్వర్ నాన్సీ విచ్చేశారు. సీఎస్ఆర్ ఫండ్స్ ఎండ నెస్లే కంపెనీ రూ.10 లక్షలు బాలికల టాయిలెట్స్ కోసం ఉచితంగా నాలుగు యూనిట్లు కేటాయించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు మహిళా నాయకురాలు ఆరుద్ర భూలక్ష్మి ప్రారంభించారు. ఈ ఆత్మీయ సమావేశానికి 238 మంది పేరెంట్స్ హాజరై, తమ పిల్లల పెర్ఫార్మన్స్‌ని, అభివృద్ధిని ఏ విధంగా జరుగుతుందో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు విలువల గురించి తెలియజేసే ప్రవచనాల వీడియోను స్క్రీన్‌పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు చూపించారు. విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో, క్రమశిక్షణ కలిగి ముందుకు సాగే విధంగా భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుకోవాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో నితిన్, శర్మ, ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, ఎం.రవి, సత్య నారాయణ, శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, అనిలా సుల్తానా, సుబ్బలక్ష్మి, రమాదేవి, సునీత, విజయ్ కుమారి పాల్గొన్నారు.

పాఠశాలల నుంచే భావిభారత సమాజం

విశాలాంధ్ర-మంగళగిరి : భావిభారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుందని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణం 15వ వార్డులోని బాప్టిస్ట్‌పేట బీఎఫ్ఎస్ స్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం(3.0)ను ఘనంగా నిర్వహించారు. బీఎఫ్ఎస్ పాఠశాల విద్యార్థుల విద్య బోధనలకు అవసరమైన రూ.1.20 లక్షల విలువైన స్టడీ ఎన్ లెర్న్ ఎడ్యుకేషన్ ప్యానెల్‌ను మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి పట్టణ కార్య నిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్ బాబు(సైమన్) బహూకరించారు. ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక రైతు అయినా, ఒక పారిశ్రామికవేత్త అయినా, ఒక రాజకీయ నాయకుడు అయినా విద్యార్థుల నుంచే వస్తారన్నారు. రాష్ట్రంలో విద్యా రంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుందని గట్టిగా నమ్మే దార్శనిక నాయకత్వం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, షేక్ రియాజ్, కొదమల సురేష్ బాబు(సైమన్), మాతంగి రవికిరణ్, రావూరి విజయానంద్, బుల్లా రాము, చిలకా ప్రభుదాస్, బి.హనోక్, వడ్డేశ్వరం రమేష్, పల్లి ప్రకాష్ బాబు, కొదమల తేజ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'శక్తి' యాప్‌ను వినియోగించుకోవాలి: డా॥ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన 'శక్తి'యాప్‌ను ప్రతి విద్యార్థినీ, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్, అహల్య ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. శుక్రవారం గుంటూరు పట్టణంలోని శ్రీ సత్య సాయి స్కూల్ నందు మహిళలపై జరుగుతున్న హింసపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమారి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొనే వేధింపులు...సైబర్ హింస, తదితర సమస్యలపై అవగాహన కలుగుజేశారు. ఆడపిల్లల భద్రత, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, విద్యాబలం అనేవి వారి భవిష్యత్తుకు శక్తిని ఇస్తాయని డాక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే పెద్దలను, ఉపాధ్యాయులను లేదా పోలీసులను సంప్రదించడం అవసరమని విద్యార్థులకు సూచించారు. అబ్బాయిలలో మహిళల పట్ల గౌరవాన్ని చిన్నప్పటి నుంచే పెంపొందించాలని కోరారు. మహిళల గౌరవం, రక్షణ, సమాన హక్కుల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర బాబు, స్టాఫ్ సిబ్బంది రాణి, శ్రీలత పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

కర్నూలు జిల్లా, మహానంది, దేవస్థానం కాలనీ, డోరు నెం.3-31రు కాపురస్తులు మధువరును రంగనాథ రావు గారి కుమారుడు **మధువరును నాగరాజు** (సెల్:81792 08875) అను నేను తెలియజేయునది- నా మామగారైన రాచకొండ వెంకట్రావు గారి పేరిటకు ది.29-10-1984న గుంటూరు ఎస్ఆర్ఓ. నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 12914/1984 ఒరిజినల్‌ను తీసుకుని ది.30-11-2025న కర్నూలు నుండి గుంటూరుకు వచ్చినాను. అనంతరం గుంటూరు సిటి అరండల్‌పేటలోని రైల్వేస్టేషన్ నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, చిలకలూరిపేట H/o. పురుషోత్తపట్నం, నందం పాపయ్య వీధి, డోరు నెం.23-244రు కాపురస్తులు **భవిరిశెట్టి** వెంకట రత్నం గారి కుమారుడు **భవిరిశెట్టి వెంకటరావు** గారి నంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది- నా క్లయింటు పేరిట, వేగు రామారావు పేరిట మరియు మురారిశెట్టి చిన అప్పారావు గార్ల పేరిట మొత్తం ముగ్గురి పేర్లిట జాయింటుగా గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల సర్వే నెం.448/ఎ, 449/ఎ నందలి 993.5 చదరపు గజముల స్థలము కలదు. సదరాస్తి వీరు ముగ్గురి పేరిటకు ది.16-07-2011న నల్లపాడు సబ్ రిజిష్ట్రారు వారి కార్యాలయంలో యడవల్లి దుర్గాప్రసాద్ గారి నుండి విక్రయ దస్తావేజు నెం.5960/2011 రుగా రిజిష్టరు కాబడినది. కానీ సదరు దస్తావేజునకు లింకు దస్తావేజులు అయిన **నెం.2170/2002, నెం.2171/2002, నెం.7844/1985** మరియు **నెం.8096/1985** నాలుగు లింకు దస్తావేజులను ఒక కవరులో పెట్టుకుని ది.18-11-2025న పేరేచర్లలోని పైన పేర్కొన్న స్థలము చూసుకునేందుకు నా క్లయింటు వెళ్లినారు. అంతట సదరు దస్తావేజులు జిరాక్సు అవసరమై పేరేచర్లలోని సదరు స్థలము వద్ద నుండి పేరేచర్ల సెంటర్‌కు ఫోటోస్టాట్ కోసం నా క్లయింటు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

ఇట్లు: సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్, కొబాల్డ్‌పేట, గుంటూరు.
సెల్ నెం. 93941 55522

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR

I.P No: 53 / 2025

BETWEEN :

Velpuri Tirumala Rao, S/o.Velpuri Srinu,R/o.D.No.6-30-78,Srinagar Main Road, Chandraiah Nagar, Guntur City, Guntur. ...Petitioner

And

1)Kilari Lakshimi, W/o.Veeralingam, R/o.D.No.22-9-476, 8th Lane, Bharathpeta, Guntur City. 2)Kilari Veeralingam, S/o.Not Known, R/o. Royal Furniture, Ala Hospital, Amaravathi Road, Guntur City, 3) Panduri Lakshimi Ramana, D/o. Ramesh,R/o.1st Lane,Mallikharjuna pet, beside Sivalayam, Guntur City, Guntur, 4)Emadabathini Venkateswara Rao, S/o.Krishna, R/o.3rd Lane last, Sarada Colony, Guntur City, Guntur, 5) Kunchala Krishnaveni,W/o.Not Known, R/o.Backside house of Sundara Ramaiah Building, Amaravathi Road, Guntur City, Guntur, 6)Seethamma, W/o. Not Known, R/o.D.No.63-2-93/34, Yanadi Colony, Old Guntur, Guntur City, Guntur, 7)Cherukuri Sambasiva Rao, S/o.Not Known, Inspector, Water Tanks GMC, R/o.D.No.22-21-1424, 2nd Lane, Bharathpet, Guntur City, Guntur, 8) Harish, S/o. Not Known, R/o.D.No.130-55-172,1st Cross Road, Opp. lane Venkateswara Swamy Temple, Annapurna Nagar, Gorantla, Guntur Rural, Guntur, 9)Thirupathaiah Panduri,S/o.Madhavi, R/o.2nd Lane, Sarada Colony, Opp.Veerlagunta, Guntur City, Guntur, 10)Aruna, W/o. Pichireddy, R/o.2nd Lane, Sarada Colony, Opp. Veerlagunta, Guntur City, 11)The Official Receiver, District Court Complex, Guntur. ...Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయమని దాఖలుచేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:23-12-2025కి** వాయిదావేసినారు. కావున ఆ రోజున **ఉ:గం॥ 10:30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది:23-12-2025.

కాటుమళ్ళ రాజేష్, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్ : 9440452077

రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్న ఉత్తమ విద్యావిధానం

- ప్రభుత్వ బడుల దశ మారుతోంది
- జగన్ పాలనలో అధోగతి
- లోకేష్ సంస్కరణలతో కొత్త మార్పులు
- మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: దేశంలోనే ఉత్తమ విద్యావ్యవస్థగా ప్రస్తుతం రాష్ట్రంలో రూపుదిద్దుకుంటోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలన, మంత్రి లోకేష్ శ్రద్ధ, సంస్కరణలతో ప్రభుత్వ బడుల దశ మారుతోందని తెలిపారు. జీవో 117 వంటి అరాచక నిర్ణయాలతో జగన్ పాలనలో అధోగతి పాలైన ప్రభుత్వ విద్యకు ఈ మార్పులతో కొత్తజీవం పోసినట్టైందన్నారు. జరుగుతున్న మార్పులను పేరెంట్ - టీచర్ మీటింగ్‌ల ద్వారా ఆ పురోగతి మొత్తం విద్యార్థుల తల్లిదండ్రుల ముందు పెడుతున్నట్లు చాలా సంతోషంగా ఉందన్నారు. వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల మధ్య కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీవీ మాట్లాడుతూ. వైకాపా పాలనలో అన్నివిధాల ధ్వంసమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ తిరిగి గాడిన పెడుతున్నారన్నారు. బ్యాగులు, బూట్లు, కిట్లపై ఫొటోల పిచ్చిలేకుండా రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థకు సరికొత్త రూపునిస్తున్నారన్నారు. బెస్ట్ టీచర్లుగా ఎంపికైన వారిని సింగపూర్ పంపించి శిక్షణ చాలా మంచి విషయం అని, అదే స్ఫూర్తితో వినుకొండ నియోజకవర్గంలో బెస్ట్ టీచర్లుగా వచ్చేవారిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా సొంత ఖర్చులతో సింగపూర్ పంపిస్తామన్నారు. అలానే 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులకు రాష్ట్రస్థాయి టాపర్‌కు రూ.3 లక్షలు, జిల్లాస్థాయిలో రూ. 2లక్షలు, నియోజకవర్గ స్థాయిలో రూ.లక్ష అందిస్తామన్నారు. నియోజకవర్గంలో సగటు మార్కుల్లో ముందున్న స్కూళ్లకు ఉత్తమ స్కూల్ అవార్డ్, రూ.లక్ష ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఆటల్లో స్కూల్స్‌ను ముందు ఉంచే పీఈటీలకు కూడా రూ.లక్ష చొప్పున ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఉపాధ్యాయుల మధ్య ఐకమత్యం పెంచడానికే బెస్ట్ స్కూల్స్ విధానం తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ద్వారా స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు టీచర్లలో ఐక్యత, బోధన ప్రమాణాల పెంపు కోసం ఎన్నోవిధాల కృషి జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ఖర్చుకు వెనకాడకుండా ప్రతిచోట డిజిటల్ క్లాస్ రూమ్‌లు తెస్తున్నామని, రాష్ట్రం మొత్తం 590మార్కులు దాటిన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ రూ.20వేలు ప్రోత్సాహం ఇవ్వడం మంచి విషయమన్నారు. అలానే పాఠశాలల్లో ఇస్తున్న హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా చదువుతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యంపైనా దృష్టి పెట్టే అవకాశం వచ్చిందన్నారు. తల్లికి వందనం ద్వారా ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15వేల సాయం చేయడం తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. చదువులతో పాటు ఆటల్లోనూ విద్యార్థులను ముందు ఉంచేందుకు ప్రతిస్కూల్‌లో పీఈటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఎస్టీయూతోనే

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వినుకొండ ఏరియా సమావేశం స్థానిక 11వ వార్డు పాఠశాలలో వేముల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎల్వి రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షాన ఎప్పుడు ఉద్యమాలు చేయడానికి ఎస్టీయూ సిద్ధంగా ఉంటుందని, ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర జిత్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా వచ్చేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం ప్రాముఖ్యత, ఉద్యమాల ద్వారా ఎటువంటి సమస్యనైనా మనం పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. వినుకొండ మండల విద్యాశాఖ అధికారి జఫరుల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి నైపుణ్యం కలిగిన బోధన అందించాలని, విద్యార్థులలో ఉన్న అంతరంగిక నైపుణ్యాలను వెలికి తీయడంలో ముందు ఉండాలని, విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్టీయూ నాయకులు యేసయ్య, రామకోటయ్య, సుభాని, వినుకొండ ఏరియా, బొల్లాపల్లి, నూజండ్ల, వినుకొండ మండలాల ఎస్టియు నాయకులు, బాలకృష్ణ, రాజేశ్వరరావు, సురభి నాగరాజు, కృపదాస్, కార్యకర్తలు, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలైన 15 మంది ఉపాధ్యాయులను సన్మానం చేశారు.

సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-దుర్గి: మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం రాజీ పడబోదని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన దుర్గిలో రూ.60లక్షలతో నూతనంగా నిర్మించనున్న 4 సీసీ రోడ్లు,డ్రైన్లుకు భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, లింగా రమేష్, లింగా బ్రహ్మయ్య, దొండపాటి చెన్నయ్య, గర్నిణె రమేష్, యాగంటి నరేష్, సింగు నాగేశ్వరరావు,రుద్రాల రవి,కోట వీరయ్య చౌదరి,ఎంపీడీవో సుగుణ, పంచాయతీ రాజ్ ఏఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విశాలాంధ్ర విలేకరి కుమారుడు మృతి

సంతాపం తెలిపిన సీపీఐ నేతలు..

విశాలాంధ్ర-వినుకొండ : గురువారం రాత్రి చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువకులు మృతి చెంది, ఇరువురు గాయాల పాలయ్యారు. చనిపోయిన వారిలో నూజెండ్ల మండలం ములకలూరు గ్రామానికి చెందిన ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో జి.యశ్వంత్ సాయి, వంగవోలు వాసు ఉన్నారు. కాగా యశ్వంత్ సాయి, నూజెండ్ల మండలం విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తున్న సుబ్బరామయ్య కుమారుడు. సమాచారం తెలుసుకున్న సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, బొల్లాపల్లి మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, వినుకొండ టౌన్ విశాలాంధ్ర యార్లగడ్డ ఆజాద్, ములకలూరు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. అలాగే విశాలాంధ్ర విలేఖరి సుబ్బరామయ్య కుటుంబాన్ని పరామర్శించి విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విద్యారంగంలో విప్లమాత్మక మార్పులు : యాగంటి

విశాలాంధ్ర-మాచర్ల : విద్యారంగంలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. టీచర్స్- పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో భాగంగా పట్టణంలోని వీరభద్రపురం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2029 నాటికి విద్యారంగం నెంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలకు కృషి చేయాల న్నారు. పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ స్కూల్స్‌కి ధీటుగా ఎదిగాయని 2025 పదవ తరగతి ఫలితాలు అందుకు నిదర్శనమని వెల్లడించారు. బాల బాలికల మధ్య వ్యత్యాసం చూపించవద్దని తల్లిదండ్రులను కోరారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా బోధన చేయటమే నారా లోకేష్ బాబు గారి ఆశయమ న్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయడంతో పాటు ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారంతోపాటు బుక్స్, యూనిఫామ్ షూస్, స్కూల్ బ్యాగ్స్ అన్ని రకాల స్టడీ మెటీరియల్ స్కూల్లోనే ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేశవ రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ శాంత కుమారి, కౌమెర శివ, కౌన్సిలర్ గట్ల అరుణ కోటిరెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దుర్గి: ప్రవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం మెరుగైన విద్యను అందిస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టింది. దీనిలో భాగంగా దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ ఉన్నతమైన ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు.పాఠశాలల నందు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పండుగ వాతావరణంలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం జరుపుకోవాలని,పిల్లల బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలిచి తమతమ ప్రాంతాల అభివృద్ధికీ తోడ్పడాలని అన్నారు. 90% పైగా ఫలితాలు రావాడానికీ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు,ఎస్ ఎంసి చైర్మన్ శీలం గాలెయ్య,ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, జడ్పీటిసి యల్లమంద, లింగా బ్రహ్మయ్య, తహశీల్దార్ కరుణ కుమార్, ఎంపీడీఓ సుగంధ, డాక్టర్ భానుప్రకాష్,పులిహరి, రుద్రాల రవి,తోటకూర శ్రీనివాసరావు, జానికీరామయ్య, కటకం రామారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున శిల్ప కళాశాల సందర్శన

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలోని నాగార్జున శిల్ప కళాశాలను శుక్రవారం మాచరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. శిల్పకళా కేంద్రం నిర్వహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి ఎమ్మెల్యేను కళాశాలలోకి తీసుకెళ్లగా తయారు చేసిన వివిధ రకాల శిల్పాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీభగవాన్ కాశీనాయన ఆశ్రమంలో ఆరాధన..

విశాలాంధ్ర - దాచేపల్లి : కేసానపల్లిలోని శ్రీభగవాన్ కాశీనాయన ఆశ్రమంలో శుక్రవారం ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పూజలు, భజనలు చేశారు. అనంతరం దాతల సహకారంతో వృద్ధులు, భక్తులు, మహిళలకు భోజన సౌకర్యం కల్పించారు. ఆశ్రమం నిర్వాహకుడు మార్కాపురం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - దాచేపల్లి : గామాలపాడులో 60 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి గాను శుక్రవారం కూటమి నాయకులు శంఖుస్థాపన చేశారు.. స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో నిధులు సమకూరినట్లు చెప్పారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - వినుకొండ : విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వారి భవన ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కీ.శే షేక్ ఖాసిం (ఎన్ఎస్పి డ్రైవర్) జ్ఞాపకార్థం వారి ధర్మపత్నీ అమీనాబి, కుమారుడు, కోడలు కాలేషావలి, నాగూర్ జాన్ ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘం కార్యక్రమాలను వివరిస్తూ సభ్యులు, దాతలు ఇతోధికంగా సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.వి సుబ్బయ్య శర్మ,ఎ. నాగేశ్వరరావు, అవ్వారు కోటేశ్వరరావు, ఎంవి శర్మ, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, రాము, బిపిఎస్ సుందర్రావు, హనుమంతరావు, వెంకటస్వామి, రాఘవయ్య, ఆది రాములు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పీటీఎం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు పాటిబండ్ల లగడపాడు 75 తాళ్లూరు గారపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ కె.వి.రమణ సాంబశివరావు, ఏ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ప్రస్తుతం విద్యార్థుల ప్రోగ్రెస్, మరియు విద్యార్థులపట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన చర్యలు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అందుతున్న సదుపాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష, గ్రామ పెద్దలు వట్టికూటి శివరామ కృష్ణయ్యగారు, పూర్వ విద్యార్థి చిల్లపల్లి సత్యం,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఖలిదా హస్సాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

ప్రకటన

మా క్లయింటు పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం, శానంపూడి గ్రామ నివాసి **ఉలవ పుల్లయ్య గారి కుమారుడు నాసరయ్య, సెల్: 9676962734** ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

మా క్లయింటు పేరుతో శానంపూడి రెవిన్యూ భూమికి నంబంధించిన **వట్టాదారు పానుపుస్తకం (ఖాతా నెం. 450)ను ది.03-12-2025న** తన గ్రామం శానంపూడి నుండి శావల్యాపురంనకు వచ్చుచుండగా మా క్లయింటు పోగొట్టుకొనుట జరిగినది. తదుపరి ఈ పట్టాదారు పాసుపుస్తకం కొరకు ఎంత వెతికినను కనిపించలేదు. సదరు పట్టాదారు పాసుపుస్తకం ఎవరికైనా దొరికినయడల పై తెలిపిన నా అడ్రస్సుకు కానీ లేక మా క్లయింటు అడ్రస్సుకు కానీ వెంటనే అందజేయగలరు.

పి. సైదారావు, బి. కామ్, బి.ఎల్, అడ్వకేట్,
లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
సెల్ : 9440825595
Saidarao.potluri@gmail.com

అసత్యాలమయంగా జగన్ మీడియా సమావేశం

విశాలాంధ్ర - కారంపూడి : జగన్ నిర్వహించిన విలేకర్ల సమావేశం పూర్తిగా అయోమయం, అబద్ధాలు, నైరాశ్యంతో నిండిన రాజకీయ నాటకంగా మారిందని టిడిపి పొలిటికల్ సెక్రటరీ టిడి జనార్ధన్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం చింతపల్లిలోని టిడిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిసి- 4 చైర్మన్ పంగులూరి అంజయ్య నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిన్నెల్లి ఈవీఎం కేసును అక్రమమంటూ మాట్లాడటం చట్ట వ్యవస్థనే అవమానించినట్లేనని, అది పూర్తిగా ఎన్నికల కమిషన్ నమోదు చేసిన కేసు అని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు, తరువాత పిన్నెల్లి సోదరులు చేసిన విధ్వంసానికి ఆధారాలు ఉన్నాయని జూలకంటి స్పష్టం చేశారు. పీఆర్కే సచీలుడు, గౌతమ బుద్ధుడితో జగన్ తన్నుతాను పోల్చుకోవడం ఆత్మస్తుతికి పరాకాష్ట, రాజకీయ వ్యంగ్యానికి హద్దుల్లేని నిదర్శనమన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు మీ కోసం కార్యక్రమం ద్వారా రైతు గడప గడపకూ వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. టిడిపి పొలిటికల్ సెక్రటరీ టీ.డి. జనార్ధన్ మాట్లాడుతూ, టీటీడీ పరకామణి కేసును జగన్ చిన్న కేసుగా మాట్లాడడం తనపై ఉన్న వేల కోట్ల మనీలాండరింగ్ కేసుల ముందు అది చిన్నదిగా అనిపించవచ్చని ఎద్దేవా చేశారు దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రజల ముందు నీ అబద్ధాలకు సమాధానం చెబుతాం అంటూ జగన్‌కు కూటమి నేతలు ప్రత్యక్ష సవాల్ విసిరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, ఎంపీపీ బొల్లేడి శ్రీనివాసరావు, ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మండల కోట మీ నాయకులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యత: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని తాలూకా సెంటర్‌లోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నూతన తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఆత్మ రక్షణపై విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నుంచి స్టూడెంట్స్ కిట్స్ వరకు నాణ్యత పెంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా విద్యార్థులకు ఇచ్చే కిట్లపై పార్టీ రంగులు చిహ్నాలు ఫోటోలు లేకుండా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందన్నారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న సంస్కరణలను వివరించారు. తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేసి విద్యార్థుల అభ్యాస ప్రయా ణంలో సమిష్టి జవాబుదారితనాన్ని పెంపొందించడానికి పేరెంట్ టీచర్ మీటింగ్ అభినందనీయమన్నారు. విద్యా ర్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు ఉపాధ్యా యులు సమాజం కలిసి పనిచేసే సంస్క ృతిని స్థాపించ డమే లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయ దానికి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రహదారులే అభివృద్ధికి సోపానాలు

విశాలాంధ్ర-రెంటచింతల: నాగరిక సమాజంలో గ్రామాలలలోని అంతర్గత రహదారులే అభివృద్ధికి సోపానాలుగా నిలుస్తాయని పీహెచ్సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బి.రామకృష్ణా అన్నారు. శుక్రవారం స్థానిక సర్వానకుంట కాలనీలో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం కింద మంజూరైన రూ.15 లక్షల నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ సర్వానకుంట కాలనీ పల్లపు ప్రాంతంలో ఉండటం కారణంగా ప్రతి ఎటా వర్షాకాలంలో రహదారులన్నీ ముంపుకు గురికావడం జరుగుతుందన్నారు. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు : పడుతున్న నేపధ్యంలో ఈ సీసీ రోడ్డు పనులు చేపట్టడం వలన వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నాగిరెడ్డి, ఓరుగంటి ఇన్నారెడ్డి. తదితరులున్నారు.

ఘనంగా మెగా పీటీఎం సమావేశం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల 3.0 సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యా ర్థులను విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలో రొంపిచర్ల, సంతగుడిపాడు, గోగులపాడు, వి.రెడ్డిపాలెం, కొత్తపల్లి, మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, సంతగుడిపాడు కెజిబివి పాఠశాలలో, వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల 3.0 సమావేశాఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ,జడ్ పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-వినుకొండ: బస్టాండ్ పరిధిలోని ఏపిపిటిడి (ఏపీఎస్ఆర్టీసీ) లాజిస్టిక్స్ పార్సిల్ కార్యాలయంను వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రవి కుమార్ తనిఖీ చేయగా పర్మిషన్ లేని పిఏఎస్ఎఫ్ ఎక్సపోనెస్ పురుగు మందులను 3.32 లీటర్లు విలువ 2,43,168,, ఎఫ్ఎంసి వారి మార్షల్ 36 లీటర్లు, విలువ రూ .57,024 సీజ్ చేసి సమూనాలను తీసి ల్యాబ్‌కి పంపారు. హర్ష ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఏవో వరలక్ష్మి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పట్టణం 2వ వార్డులో ముఖ్య నాయకులతో, సచివాలయ అధికారులతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే ఇరవై మూడు లక్షల రూపాయలతో వార్డులో అభివృద్ధి పనులు చేశామన్నారు. వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే త్వరితగతిన పరిష్కస్తామన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి వివరించాలని తెలియజేశారు. ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందు ఉంచేలా పని చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసే విషయంలో పారదర్శకతతో అధికారులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా మెగా పేరెంట్ మీట్

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని వివిధ పాఠశాలలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. లింగరావుపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాఠశాలకు వచ్చి తమ పిల్లల అభివృద్ధిపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రధానోపాధ్యాయులు కె.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన వీడియోలను తల్లిదండ్రులకు ప్రదర్శించారు. ప్రముఖ మనోవైజ్ఞాన శాస్త్ర నిపుణులు టి సుగంధరావు మోటివేషన్ తరగతులు పలువురిని ఆకర్షించాయి. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ షేక్ జాన్ సైదులు, సర్పంచ్ షేక్ కరిముస్ మహబూబ్ సుభాని, తోకల సత్య నారాయణ, గ్రామ పెద్దలు కట్టా శ్రీహరి, నంబూ రు తులశయ్య, గోగడ హరిబాబు, మురుకుట్ల శ్రీధర్ కుమార్, నంబూ రు శివరామకృష్ణ, సాధినేని సుధీర్, ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు,సి రవీంద్రనాథ్ రెడ్డి, టీ విజయ సామ్యూల్, కె రమాదేవి, షేక్ ఇమామ్ పాల్గొన్నారు.

సెంట్ ఆన్స్‌లో.. యడ్లపాడు లోని సెంట్ ఆన్స్ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతి సిస్టర్, సాగర్ మాస్టర్, అబ్దుల్ జబ్బర్, సునీల్ సర్, జ్ఞాన్ మేరీ సిస్టర్,దీపికా మేడం,స్టార్ మేడం, ఆమని పాల్గొన్నారు. అలాగే స్థానిక జేడీపీహెచ్ పాటశాల లో ఘనంగా నిర్వహించారు.

ఐఎంఏ అధ్యక్షుడు భరత్ కుమార్‌కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: విశిష్ట సేవా కార్యక్రమాలను సభ్యుల భాగస్వామ్యంతో నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్న పిడుగురాళ్ల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దూళిపాళ్ల భరత కుమార్‌ను జాతీయ అవార్డు వరించింది. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ కార్యాలయ కార్యదర్శి సర్బారీ దత్త ప్రకటించిన జాబితాలో ఐఎంఏ పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డా. ధూళిపాళ్ల భరత్ కుమార్ అవార్డుకు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న శాఖాధ్యక్షుల్లో విశిష్ట నాయకత్వం, సభ్యుల సమన్వయం, శాఖ అభివృద్ధిలో చూపిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక జరుగుతుంది. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ వేదికగా ఈనెల 27న జరగనున్న 2025 ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ 86వ వార్షిక సెంట్రల్ కౌన్సిల్ సమావేశంలో అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కడం నా ఒక్కరి వల్ల కాదని మా ఐఎంఏ శాఖ సభ్యులందరి సమిష్టి కృషి, నిబద్ధత, ఐక్యత వల్లే సాధ్యమైందని జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన భారత్ కుమార్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏపీమోడల్ స్కూల్‌లో మెగా పీటీఎం

విశాలాంధ్ర-ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరు ఏపీమోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు కోలాటం నృత్యం ప్రదర్శించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇటీవల నిర్వహించిన పల్నాడు బాలోత్సవంలో కన్సోలేషన్ బహుమతులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కుటీర, మధ్యతరహా పరిశ్రమల డైరెక్టర్ రాపర్ల జగ్గారావు, తహసీల్దార్ నళిని, ఎంపీడీవో ఉమాదేవి, సుబ్బారావు, ఎస్ఎంసీ చైర్మన్ వీరాంజనేయులు, ఇతర నాయకులు వెంకట్రావు, బాలయ్య, బాబి, చెంచయ్యలు తమ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విద్యా పురోగతికి ఉపాధ్యాయులతో సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి సహకారంగా, పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయుడు వల్లపు శీను విద్యార్థులకు రూ. 3000 నగదు బహుమతిని అందజేశారు. అలాగే తల్లిదండ్రులకు అరటిపండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాఠశాలల్లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు శుక్రవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. ప్రభుత్వ జూనియరు కళాశాలలో సీపీఐ సీనియరు నాయకుడు తెలనాకుల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, అద్యాపకుడు బొబ్బిలి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు మాట్లాడారు. దాచేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు పిడుగురాళ్ళ సీఐ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిధులకు దాతలు రాజేష్‌తో పాటు టీడీపీ నాయకుడు బెల్లంకొండ చంద్రశేఖర్ భోజన సౌకర్యం కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు కాకుమాను మోజెస్, ఉపాధ్యాయులు తగరం ఆనంద్ కుమార్, స్వర్ణకుమారి, నాగజ్యోతి, యామినీదేవీ, సుహాసినీ మాట్లాడారు. సత్యవతి, అరుణతోపాటు కూటమి నాయకులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

మేకపోతుల కృష్ణారెడ్డి మృతి బాధాకరం: శౌంఠిరెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మేకపోతుల కృష్ణారెడ్డి(74) మృతి ఎంతో బాధాకమని పార్టీకి తీరని లోటని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్శిరెడ్డి అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం స్వగ్రామం జెట్టిపాలెంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి గ్రామంలో పార్టీ అబభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గోలి, జెట్టిపాలెం గ్రామాలకు కృష్ణారెడ్డి మునుసులుగా, మల్లవరం, గోలి, జెట్టిపాలెం గ్రామాలకు వీఏఓగా, శిరిగిరిపాడు గ్రామానికి పంచాయితీ కార్యదర్శిగా, జెట్టిపాలెం, మిట్టగుడిపాడు గ్రామాలకు వీఆర్వోగా అంకితభావతో విధులు నిర్వహించి. ఆయా గ్రామాల ప్రజలతో, వివిధ శాఖాధికారుల నుంచి మన్ననలను పొందారన్నారు. ఆయన మృత దేహాన్ని జడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ చీప్ జనరల్ మేనేజర్ ధర్మారెడ్డి, ప్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రాజు, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సత్రశాల అన్నదాన సత్రం కమిటీ సభ్యులు, వివిధ గ్మారాల ప్రజలు సందర్శించి నివాళ్లు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.కృష్ణారెడ్డికి భార్య వరలక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేసిన కూటమి ప్రభుత్వం

ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన 5 వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ కేటాయించిన 60 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లను ప్రతిభ ఆధారంగా కాకుండా ఒక్కో పీజీ సీటును ఏడాదికి 9 లక్షల నుండి 29 లక్షలకు స్వయానా ప్రభుత్వమే అమ్మకానికి పెట్టడం ప్రతిభ గల పేద వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేయడమేనని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు చేశారు. అనంతరం డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన 107, 108 జీఓలను నాడు వ్యతిరేకించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లు నేడు 107, 108 జీఓలను రద్దు చేయక పోగా గతంలోనే ప్రారంభమైన ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన పీజీ సీట్లను అమ్మకానికి పెట్టడం దారుణమని ధ్వజమెత్తారు. 5 ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన 60 పీజీ సీట్లలో సగం సీట్లు ఆలిండియా కోటాకు పోగా, మిగిలిన 30 సీట్లలో 15 సీట్లు పేమెంట్ సీట్లుగా మార్చడం వలన రాష్ట్ర విద్యార్థులకు కేవలం 15 సీట్లు మాత్రమే మిగులుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ యాజమాన్యాలకు ఇప్పటికే ఒక్కొక్క కళాశాలకు 50 ఎకరాలకు పైగా భూములు, నిర్మాణంలో ఉన్న భవనాలు, అనుమతులను ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు రాబోవు 2 సంవత్సరాల పాటు వైద్యులు..ఇతర సిబ్బంది జీతభత్యాలను చెల్లించడానికి అంగీకరిస్తూ 847 జీఓను విడుదల చేయడం ద్వారా ప్రజల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడమేనని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు కొరివి వినయ్ కుమార్, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిలు మాట్లాడుతూ పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలను, విద్యార్థి యువజన సంఘాలను, సామాజిక, పౌర సంఘాలను ఆహ్వానించి ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సదస్సులో భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందిస్తామని, ప్రజలను జాగృతులను చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 590 జీఓ రద్దు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర- విజయపురిసౌత్: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన విజయపురిసౌత్ లోని గౌడ బజారుకు చెందిన వినుకొండ సిద్ధ శ్రీ కి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో రూ. 53,778 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు పేదలకు అండగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆడెపు కోటయ్య,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,రావుల శ్రీను,రామ్ చంద్,మస్తాన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాపు కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - దాచేపల్లి : రూ.50 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన కాపు కల్యాణ మండపం పనులకు గాను శుక్రవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. దాచేపల్లి మూడో వార్డులో దాదాపు 28 సెంట్ల స్థలంలో నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత జగన్ పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘీయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి :రాష్ట్రీయ రహదారిపై జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంచికల్లు గ్రామానికి చెందిన దాసరి బాలకోటి (23) దాచేపల్లి నుంచి శుక్రవారం ద్విచక్ర వాహనంపై గురజాల వెళ్తున్నాడు. మార్గమద్యలో నడికూడి రోడ్డు మార్గంలో గేదెలు అడ్డురావడంతో వాటికి తగిలి కిందపడ్డాడు. గాయాలైన క్షతగాత్రుడిని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. అదేవిధంగా దాచేపల్లికి చెందిన షేక్ చిన సుభానీ (27) తుమ్మల చెరువు నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. మార్గమద్యలో బండి అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన అతన్ని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కోచింగ్ క్యాంప్ కు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సాఫ్ట్ బాల్ సీనియర్ గర్ల్స్ టీం రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ కు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేసినారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల 3.0 సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు తరఫున గ్రామ పెద్దలు క్రీడాకారులకు అందజేశారు. పూర్వ విద్యార్థి దేశిరెడ్డి మహేష్ రెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు, గ్రామానికి చెందిన అర్వపల్లి మనోహర్ ఆట వస్తువులు అందజేశారు.సమావేశం అనంతరం కోచింగ్ క్యాంప్ లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్ రెడ్డి, హెచ్ ఎం బియం సుభానీ, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ యిట్టె ఏడుకొండలు, సాగునీటి సంఘం అధ్యక్షుడు మాదినీడి అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మందలపు రామారావు, గ్రామ పెద్దలు గెల్లి కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు పంబా వెంకట్,పిడెం హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: టవర్ లైన్ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నవభారత్ నగర్ ఒకటో లైన్ మెయిన్ రోడ్డు. నవభారత్ నగర్ 1/1 అడ్డ రోడ్డు నందను కరెంటు నిలిపివేయడం జరుగుతుందని, రిపేరు పనులలో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాయిబాబా నగర్, కళ్యాణి నగర్, రత్నగిరి నగర్ లలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గుజ్జనగుండ్ల, గుర్రాల వారి వీధి, ఉద్యోగ నగర్ తదితర ప్రాంతాలలో కరెంటు నిలిపివేయడం జరుగుతుందని టౌన్ 2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎన్.గురవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిర్మాణ పనుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నంది వెలుగు రోడ్డు, జామియా నగర్, జియాఉద్దీన్ నగర్, రాహుల్ గాంధీ నగర్ ప్రాంతాలలో మరమ్మత్తు పనులు కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెడ్ల బజార్, వినోభానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని గుంటూరు టౌన్4 డీఈఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పిన్ పాయింట్‌గా పారిశుధ్య పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో పిన్ పాయింట్ గా మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని, కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్మికులు, కార్యదర్శులు, అధికారులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం జేకేసి కాలేజీ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్, ఆర్టీసి కాలనీ, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, కళ్యాణరావు, ఆర్ఓ సాదిక్ భాష, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీ ఎస్ లో మెగా పేరెంట్ టీచెర్స్ మీటింగ్

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ మోడల్ ప్రైమరీ పాఠశాల నందు మేఘ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశము పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యూసఫ్ అధ్యక్ష అధ్యక్షత వహించారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు చైల్డ్ ఫండ్ ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి చంద్రశేఖర్, అనూష కేర్ టు యాక్షన్ నుండి బి జ్యోతి నవజీవన్ నుండి పద్మ తులసి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా వైద్య అధికారిని సుహాసిని విచ్చేసి తల్లితండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యం పై విద్యార్థులకు తల్లిదండ్రులకు కొన్ని ముఖ్యమైన సలహాలు సూచనలు ఇచ్చినారు.

ఈనెల 8వ నుంచి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఉత్తమ సర్వీస్, యజమాన్య అనుభవాన్ని అందించాలని ఇసుజు నిబద్ధతను పునరుద్ఘాటించాలనే నిరంతర ప్రయత్నములో, ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్‌యూవిల కోసం దేశవ్యాప్త ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్‌ను నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా ఈ సీజన్‌లో సమస్యా రహితమైన డ్రైవింగ్ అనుభవం కోసం వినియోగదారులకు ప్రస్తుత ప్రయోజనాలు, నివారణాత్మక నిర్వహణ పరీక్షలు అందించడం ఈ సర్వీస్ క్యాంప్ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వింటర్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్స్‌లో డిసెంబర్ 8వతేదీన 13వతేదీ వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయంలో ఉచిత 37 పాయింట్ సమగ్ర చెక్-అప్, లేబర్‌పై 10శాతం, విడిభాగాలపై 5శాతం, ల్యూబ్స్, ఫ్లూయిడ్స్‌పై 5శాతం, రీటెయిల్ ఆర్ఎస్ఏపై 20శాతం, ప్రోకేర్‌పై 5శాతం,ఈడబ్ల్యూపై 10శాతం రాయితీ, ఉచిత రీజెన్ సదుపాయం లభిస్తుంది.

సోషల్ మీడియా అనధికార పెట్టుబడి పథకాలపై ఏంజెల్ వన్ హెచ్చరిక

విశాలాంధ్ర -విజయవాడ: ఫిన్‌టెక్ రంగంలో ప్రముఖ సంస్థ అయిన ఏంజెల్ వన్ లిమిటెడ్, ఏంజెల్ వన్ పేరును దుర్వినియోగం చేయడం, దాని సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వలె నటించడం వంటి మోసపూరిత సోషల్ మీడియా గ్రూపులు పెరుగుతున్న ప్రాబల్యం గురించి పెట్టుబడిదారులను హెచ్చరిస్తోంది. వాట్సాప్ మరియు టెలిగ్రామ్ వంటి సోషల్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లలో బహుళ అనధికార గ్రూపులు సృష్టించబడుతున్నట్లు కంపెనీ గమనించింది, ఇవి ఏంజెల్ వన్ లిమిటెడ్ బ్రాండ్ పేరు, లోగోను, అలాగే దాని సీనియర్ అధికారుల పేర్లు, చిత్రాలను చట్టవిరుద్ధంగా, మోసపూరితంగా దుర్వినియోగం చేస్తున్నాయి. ఈ మోసపూరిత గ్రూపులు అవసరమైన సెబీ రిజిస్ట్రేషన్‌అనుమతి లేకుండా సెక్యూరిటీలకు సంబంధించిన సలహాలు లేదా సిఫార్సులను అందించడం, అలాగే సెబీ ఆమోదం లేకుండా సెక్యూరిటీలకు సంబంధించిన రాబడి, పనితీరు గురించి అనధికారిక క్లెయిమ్‌లు చేయడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటున్నాయని ఏంజెల్ వన్ గుర్తించింది.

వచ్చే రబీకి రైతుకు ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మద్దతు

విశాలాంధ్ర -విజయవాడ: భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రాబోయే పంట బీమా వారోత్సవంలో చురుకుగా పాల్గొనడానికి భారత ప్రభుత్వ వ్యవసాయ %డ% రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వారం రోజుల పాటు జరిగే ఈ వేడుక, పంట బీమా యొక్క ప్రాముఖ్యతపై రైతుల అవగాహనను మరింతగా పెంచడం, వారి వ్యవసాయ జీవనోపాధిని భద్రపరచడానికి పిఎంఎఫ్‌బివై పథకాన్ని బాగా నావిగేట్ చేయడంలో వారికి సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చొరవలో భాగంగా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అస్సాం , తమిళనాడు రాష్ట్రాలలో కేటాయించిన జిల్లాల్లో కంపెనీ వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఆర్థిక రక్షణను విస్తృతం చేయడం, గ్రామీణ భారతదేశం అంతటా స్థిరమైన , సమగ్ర వృద్ధికి దోహదపడటంలో నిబద్ధతతో ప్రతిబింబిస్తోంది.

అమ్మవారిని దర్శించుకున్న కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం వేద అశీర్వచనం అందజేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ దర్శనం ఎంతో ఆనందంగా, పాజిటివ్‌గా అనిపించిందన్నారు. తెలుగు రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్‌లో నటిస్తున్నట్టు తెలిపారు. విలువలతో కూడిన నాయకుడి జీవిత కథలో నటించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. మంచి దర్శకుడు దొరికితే చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో ఆయన పాత్ర పోషించడానికి సిద్ధమని తెలిపారు. రాంచరణ్ నటిస్తున్న "పెద్ది" చిత్రంలో కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్టు చెప్పారు. కన్నడ ప్రజల మాదిరిగానే తెలుగు ప్రేక్షకులు తనను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో గుమ్మడి నరసయ్య పాత్రను వెంటనే అంగీకరించినట్టు వివరించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు తెలియజేయాలనే ఉద్దేశంతో హీరోగా ఈ చిత్రంలో నటిస్తున్నానని చెప్పారు. రేపు పాల్వంచలో చిత్ర షూటింగ్ ప్రారంభోత్సవం జరగనున్నట్లు శివరాజ్‌కుమార్ ప్రకటించారు.

అనంతరం దర్శకుడు పరమేశ్వర్ యుగాలే మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పేద ప్రజల సంక్షేమానికి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన ఒక గొప్ప వ్యక్తిని ఆ వ్యక్తి జీవిత కథను నేటి తరానికి తెలియజేసేందుకే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. శివరాజ్ కుమార్ కు తాను చెప్పిన బయోపిక్ లైన్ నచ్చడంతో ఈ చిత్రంలో హీరోగా నటించేందుకు అంగీకరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుమ్మడి నరసయ్య ఏ విధంగా ఉంటారో ఆయనను శివ రాజ్ కుమార్ రూపంలో వెండితెరపై చూపిస్తానని స్పష్టం చేశారు. శివ రాజ్ కుమార్ ను హీరోగా ఎంపిక చేయడంలో ఈ విధమైన కాంట్రవర్సీ లేదని సున్నితమైన కథ నచ్చడంతోనే ఆయన హీరోగా నటించేందుకు అంగీకరించారని వివరించారు. బతికున్న వ్యక్తి బయోపిక్ ను తీయాలని ఉద్దేశంతోనే తాను గుమ్మడి నరసయ్య జీవిత చరిత్రను ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. రేపు పాల్వంచలో ప్రజల సమక్షంలో ఈ చిత్ర షూటింగ్ ఘనంగా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడుతాం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ నిరంతరం పని చేస్తోందని సంస్థ వ్యవస్థాపకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ తెలిపారు. ఈ ఏడాది 7వ నేషనల్ సమ్మిట్ ను ఈ నెల 6న విజయవాడలోని సంయుక్త వేదికలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్లోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంస్థను 2016లో న్యూఢిల్లీ లో స్థాపించినట్లు ఆయన చెప్పారు. వినియోగదారులకు న్యాయం చేయడం సంస్థ ప్రధాన లక్ష్యమని, కోర్టుల్లో వారి తరఫున కేసులు వేసి బాధితులకు న్యాయ సహాయం అందిస్తున్నామని హబీబ్ సుల్తాన్ పేర్కొన్నారు. సంస్థలో అడ్వకేట్‌లతో పాటు సాధారణ సభ్యులు కూడా ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 2,300 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినట్లు, 9 రాష్ట్రాల్లో సుమారు 1,000 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని వివరించారు. ఈ ఏడాది 7వ నేషనల్ సమ్మిట్ ను ఈ నెల 6న విజయవాడలోని సంయుక్త వేదికలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా తదితర ఉన్నతాధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. రేపు జరిగే ఈ సమ్మిట్‌లో వినియోగదారులందరూ పాల్గొనాలని హబీబ్ సుల్తాన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ క్రిష్టి, ఢిల్లీ స్టేట్ ప్రెసిడెంట్ రాహుల్ సోధన్, ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ వరుదు నాగరాజు, ఉమెన్ వింగ్ ప్రతినిధి కృష?కుమారి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి హైస్కూల్ హెచ్ఎం సత్కరించిన ఏఎంసీ చైర్మన్

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ సిద్ధేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లోనిర్వహించినమెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ సమావేశం-3 కు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య ప్రధానోపాధ్యా యురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి శాలువాతో సత్కరించి అభినందించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యా యుల సమావేశానికి తీర్చిదిద్దినపాఠశాలను, ఏర్పాటుచేసిన సైన్స్ మరియు లెక్కలఎగ్జిబిషన్స్ పరిశీలించి ఉపాధ్యాయుల సహకారంతో కొనసాగించిన అభివృద్ధిని అభినందిస్తూ సత్కరించారు. అంతకు ముందుగా ఆయన సీనియర్ విలేకరి, పంచాయితీ రెండో వార్డు సభ్యులు కావూరి పూర్ణచంద్ర శర్మతో కలిసి హై స్కూల్‌లో ఏర్పాటుచేసినవివిధస్టాల్స్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 ఏ భాను ప్రకాష్, ఎంపీటీసీ వెలగంవెంకటరమణ, ఉపాధ్యాయులు జే. కవిత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో డి సుహాసిని, ఎంఈఓ-1 భాను ప్రకాష్,సర్పంచ్ కొండవీటి వెంకట రమణ విజయలక్ష్మి అమర బాలేశ్వరరావు దంపతులు, ఎస్ఎంసిచైర్మన్ శీలంవెంకటేశ్వరరావు,కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు, రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమ కుమార్, సమావేశం నిర్వహించారు. అలాగే కూచిపూడి (రెగ్యులర్) ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో హెచ్‌ఎంవిస్సంశెట్టిఅనూష పర్యవేక్షణలో నిర్వహించిన పి.టి.ఏ-3 కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి అమరబాలేశ్వరరావు దంపతులు, పాలకమండలి సభ్యులు కావూరి పూర్ణచంద్రశర్మ, విశ్రాంత రైల్వే ఉద్యోగి నల్లగుళ్ళదుర్గాప్రసాద్ పాల్గొని సూచనలు ఇచ్చారు.

బాలా త్రిపుర సుందరిసన్నిధిలో కలశజ్యోతి

విశాలాంధ్ర- కూచిపూడి: భవానీ దీక్షలో అత్యంత ముఖ్యమైన కలశజ్యోతుల ఉత్సవం మార్గశిర శుద్ధ పౌర?మి సందర్భంగా గురువారం రాత్రి కూచిపూడి, పెదసనగల్లు, మొవ్వ, కోసూరు తదితర గ్రామాలలో నిర్వహించారు. కూచిపూడి, పెదపూడి లోని భవాని దీక్షాపరులు శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం(కూచిపూడి)లో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జ్యోతులు ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలశ జ్యోతులను అధిక సంఖ్యలో పాల్గొన్న భవానీలు ఊరేగింపుగాసుమారు కిలోమీటరు దూరంలోని పెదపూడి శివాలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని కూచిపూడి పెదపూడి కి చెందిన గురుస్వాములువక్కపట్లవీర రాఘవయ్య,ఉగ్గనరమణ, పావులూరి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కళాశాల కరస్పాండెంట్ పివి. రావు, ప్రిన్సిపల్ టి. రవికుమార్ జాబ్ మేళా కో ఆర్డినేటర్ డా. ఉదయభాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ చదువుతోపాటు ఉపాది అవకాశాలు పొందే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఎంసెట్ కు లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో ఉద్యోగావకాశాలు పొందుతున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుందన్నారు. నిరుద్యోగులకు ఉపాది అవకాశాలే లక్ష్యంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు లేదా ఇతర గ్రాడ్యుయేట్స్ ఉద్యోగ అవకాశాలు తగిన సమయంలో పొందలేకపోతున్నారన్నారు. అందుకు వివిధ కారణాలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ఇచ్చే తర్ఫీదులు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు హాజరైనపుడు ఎదురయ్యే ప్రశ్నలకు దీటైన సమాధానం చెప్పడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఉపకరిస్తాయని ఆయన అన్నారు.

యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వివిధ పథకాలు క్రింద మంజూరైన యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రోత్సాహక మండలి (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎపిఐఐసి భూములకు సంబంధించిన దస్త్రాలు త్వరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాటు చేస్తున్న యూనిట్లకు రుణాలు అందించడంలో బ్యాంకులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందని, వాటికి రుణాలు మంజూరు చేసి యూనిట్లు ప్రారంభం కావడానికి సహకరించాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో 1047 దరఖాస్తులు అందగా 969 దరఖాస్తులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, పర్యాటక శాఖ అధికారి రమ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాంస వ్యర్థాల అనధికార తరలింపుదారులపై చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాంస వ్యర్థాల అనధికార తరలింపుదారులపై చర్యలు తీసుకుంటామని, జిఎంసి నుండి నిర్దేశిత టెండర్ ద్వారా వ్యర్థాల తరలింపు కాంట్రాక్ట్ పొందిన ఏజన్సీనే వ్యర్థాలను సేకరిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో చికెన్ షాప్ ల అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చికెన్, మటన్, చేపల విక్రయదారులు తమ షాప్ లలో వచ్చే వ్యర్థాలను అనధికార వ్యక్తులకు ఇవ్వడానికి వీలు లేదని, జిఎంసి అధీకృత ఏజన్సీ ప్రతినిధులకే అందించాలన్నారు. సదరు ఏజన్సీ, స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో జిఎంసి అధికారులతో కలిసి సంయుక్త సమన్వయ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఏజన్సీ ప్రతినిధులు సేకరణ సమయం, సంప్రదించాల్సిన వారి వివరాలను స్టిక్కర్స్ చేసి ప్రాంతాల వారీగా స్టాల్స్ వద్ద ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, జిల్లా బాయిలర్ చికెన్ స్టాల్స్ ప్రెసిడెంట్ కిషోర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సురేష్, జాకీర్, వెంకయ్య పాల్గొన్నారు.

మిసెస్ తెలుగు యూఎస్ఏ 2026కు గుంటూరు యువతి ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి : యూఎస్ఏ మిసెస్ తెలుగు జాతీయ స్థాయి సౌందర్య పోటీ సంస్థ తన 2026 మిసెస్ తెలుగు యూఎస్ఏ పోటీలకి సర్వం సన్నద్ధమైంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో తెలుగు మహిళామణులకు ఎంతో ఆసక్తి కలిగించే ఈ పోటీలకు అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటుగా విదేశాలలో ఉంటున్న ఆసక్తి కలిగిన వారు పాల్గొంటారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలో అమెరికా అంతటా జరిగిన ఎంపిక ప్రక్రియలో 22 మంది ఎంపికయ్యారు. ఆ ఎంపిక కాబడిన వారిలో ఈసారి గుంటూరు అమ్మాయి దొప్పలపూడి వినీల స్థానం దక్కించుకున్నారు. దొప్పలపూడి వినీలకు మిసెస్ తెలుగు యూఎస్ఏ 2026లో స్థానం లభించడంతో మహిళా సౌందర్యంలోనూ 'గుంటూరు' పేరు చాటిన వినీలను ప్రవాసాంధ్రులు పురప్రముఖులు అభినందిస్తున్నారు. మిసెస్ తెలుగు యూఎస్ఏ 2026కు గుంటూరు యువతి ఎంపిక కావడం హర్షించదగిన అంశమని పలువురు ప్రశంసిస్తున్నారు. దొప్పలపూడి వినీల అంజమ్మ నరసింహరావు దంపతులకు జన్మించారు. వినీల గుంటూరులో పుట్టి పెరిగి, చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. ఆ తదుపరి ఉన్నత చదువు కోసం 2016లో అమెరికాకు వలస వెళ్లి, ప్రస్తుతం బీఐ డెవలపర్‌గా పనిచేస్తున్నారు. వినీల అమెరికాలో వివిధ స్థానిక సౌందర్య పోటీలలో పాల్గొని విజయాలు సాధించారు. తన ప్రతిభతో, కృషితో, పట్టుదలతో అమెరికాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఇప్పటికే పలు జాతీయ అంతర్జాతీయ పోటీలలో సైతం తన ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి మిసెస్ తెలుగు యూఎస్ఏ ఎంపికలో స్థానం పొందటం ఇటు పుట్టి పెరిగిన గుంటూరుకూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకూ గర్వకారణంగా నిలుస్తోంది. వినీల, ఆమె భవిష్యత్తు పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని కుటుంబ సభ్యులు, గుంటూరు వాసులు అభిలాషిస్తున్నారు.

చేయూతను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర, విస్సన్నపేట : ప్రభుత్వం, దాతలు ఇస్తున్న చేయూతను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో దాతల ఆధ్వర్యంలో ఆధునీకరించిన భవనాల ప్రారంభం, మెగా పేరెంట్ మీట్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఆర్.శోభారాణి అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. దాతలు, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలలో సుమారు రూ.25లక్షల వ్యయమైన పనులు చేపట్టి, బడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. మరోవైపు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత విద్యాసంవత్సరం ఇంటర్ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఉపాధ్యాయులు ఆర్థిక బహుమతులు అందజేశారు. పాఠశాల స్థలదాత కావలి శంకర్రావు కుటుంబసభ్యులను, దాతలుగా వ్యవహరించి, ఆధునీకరణ పనులు చేపట్టిన డా.ఎన్‌టి.వెంకటేశ్వరరావు, జె.రంగారెడ్డి, విరాళాలు అందజేసిన దాతలు వల్లభనేని గిరిబాబు, నాదెళ్ల చెన్నకేశవరావు(కేశిబాబు), రావి శోభానాణి, కంభంపాటి బదరీనాథ్ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, గ్రామసర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి, ఎమ్మీవోలు సుధాకర్, శంకర్రావు, ఎస్ఎంసీ చైర్మన్ పలగాని నాగ పుల్లారావు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్ల అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ మీట్ నిర్వహించారు.

ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ దేవరకోట ఏ ఏ పాఠశాలలో టిఎల్ఎం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ మద్దాల వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగిస్తూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహణ విద్యపై ప్రభుత్వానికి ఉన్న దృష్టే కొలమానం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని, ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, ప్రతి పేదవాడు ప్రతిభావంతుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. చదువే మనిషి యొక్క సంస్కారం నేర్పుతోందని, ప్రతి విద్యార్థి తమ గమ్యాన్ని చేరుకునేలా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. సాంస్కృతి కార్యక్రమంలో విద్యార్థినిలు చేసిన నృత్య రూపకం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. లైవ్ ఇంటరాక్షన్, పేరెంట్స్ తో విద్యార్థుల యొక్క ప్రగతి పైన పేరెంట్స్తో సమావేశం నిర్వహించారు.విద్య కమిటీ చైర్మన్ పాగోలు పావని, దేవరకోట ఏ ఏ హెచ్ ఎం పి. శివరాణి, ఐ సాయి జ్యోతి, గ్రామ ప్రముఖులు బి శివ శ్రీనివాసరావు, వెలోరే అసిస్టెంట్ అనిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్నేహ, 8మహిళా పోలీస్ ఏఎన్ఎం, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.